

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.04.04.2023

## సాక్షి

# పాలనా వికాసం

- గ్రామీణులకు చేరువైన పరిపాలన
- కొత్త జిల్లా ఏర్పాటుతో అధికార వికేంద్రీకరణ
- అధికారుల 'స్పందన' అపూర్వం
- 95 శాతం అర్జీల పరిష్కారం
- ప్రగతి పనులు వేగవంతం
- అనకాపల్లి జిల్లా ఏర్పడి నేటికి ఏడాది

సాక్షి, అనకాపల్లి: అనకాపల్లి జిల్లా ఆవిర్భవించి మంగళవారం నాటికి ఏడాది పూర్తయింది. అధికార వికేంద్రీకరణతో గ్రామీణ ప్రాంతాల వారికి పాలన చేరువైంది. తమ సమస్యలను అధికారుల దృష్టికి సులువుగా తీసుకువెళ్లడం, అవి సత్వరం పరిష్కారం కావడం సాధ్యమైంది. దీంతో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. పార్లమెంటు స్థానాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేస్తే పాలనా సౌలభ్యం ఉంటుందని, ప్రభుత్వ ఆశయాలను త్వరగా నెరవేర్చవచ్చన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణలు ఫలించాయి. కొత్త జిల్లాలో ప్రగతి, పురోగతి సాధ్యమైంది. పాయకరావుపేట, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం ప్రజలు గతంలో సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, విశాఖ వచ్చి అధికారులకు తమ సమస్యలు చెప్పుకునేవారు. ఇప్పుడు చెంతనే జిల్లా కేంద్రం ఉండడంతో సులువుగా అధికారులను కలవగలుగుతున్నారు.

### తక్షణ 'స్పందన'

కొత్త జిల్లా కేంద్రం చేరువ కావడంతో 'స్పందన'లో విన్నవించుకున్న సమస్యలు తక్షణం పరిష్కారం అవుతున్నాయి. కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏడాదిపాటు నిర్వహించిన 52 స్పందన కార్యక్రమాల్లో 95 శాతం సమస్యలు పరి...



స్పందనకు అర్జీదారుల వెల్లువ, (ఇన్‌సెట్) వికలాంగుల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్న జేసీ (ఫైల్)



### హౌసింగ్‌లో 10 వేల నిర్మాణం పూర్తి

### శాంతిభద్రతల పరిరక్షణ



జగనన్న కాలనీలపై అధికారుల ప్రత్యేక దృష్టి

# విజన్ పెరిగింది.. సూపర్‌విజన్ సాధ్యమైంది..

**'సాక్షి' ఇంటర్వ్యూలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి**



**సాక్షి, అనకాపల్లి: వికేంద్రీకరణతో జిల్లా పాలనలో పురోగతి సాధ్యమైందని, 'అనకాపల్లి' అభివృద్ధి బాట పట్టిందని** కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి **అన్నారు. జిల్లా పరిధి** తగ్గడంతో సులువుగా **అవగాహన ఏర్పడిందని,** పర్యవేక్షణ సులభసాధ్యమైందని.. పర్యవసానంగా ప్రజలకు మెరుగైన ఫలితాలు అందించగలిగామని ఆయన చెప్పారు. కొత్త జిల్లా ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 'సాక్షి'తో కలెక్టర్ మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

### ఉపాధిలో రెండో స్థానం

### హెల్త్ విభాగంలో టాప్–5లో..

### దొంగ రిజిస్ట్రేషన్ రద్దు



...స్పందనలో అర్జీ సమర్పించుకున్నా. అర్జీపై స్పందించిన అధికారులు విచారణ చేసి దొంగ రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో మా భూమి మాకు దక్కింది.

–జి.ప్రసాద్, రేబాక గ్రామం, అనకాపల్లి

### సౌకర్యవంతం



...రమయ్యేందుకు కొత్త జిల్లా దోహదపడుతుంది.

–పి.లోవరాజు, జి.భీమవరం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, కశింకోట

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 7
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా అవసరం

» జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, చిత్రంలో ఎస్పీ గౌతమి శాలి

**అనకాపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):** మాదక ద్రవ్యాలు సాగు చేయడం, రవాణా, అమ్మకాలపై మరింత గట్టి నిఘా ఉండాలని అధికారులను కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లా ఎస్పీ గౌతమి శాలితో కలిసి పోలీసు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ అవసరమన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గంజాయి సాగు, రవాణా నియంత్రణకు పటిష్ట ప్రణాళిక అవసరమన్నారు. విద్యాసంస్థల గోడలపై టోల్ ఫ్రీ నంబరు 14500ను ప్రదర్శించాలన్నారు. దీని కోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల విక్రయాలు, రవాణా అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలను వివరించారు. నర్సీపట్నం, గొలిగొండ, కేడీ పేట మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. సమావేశంలో అనకాపల్లి ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరాం, డీఎంహెచ్‌వో హేమంత్, జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు, అదనపు ఎస్పీ (క్రైం) సత్యనారాయణరావు, డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.ప్రవీణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

Date: 04/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

అనకాపల్లి, ఏప్రిల్ 3:(ప్రభన్యూస్ )మాదక ద్రవ్యాలు సాగు చేయడం, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గౌతమి శాలి తో కలిసి పోలీసు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. గంజాయి వంటి పంటలు సాగు చేయడం, రవాణా చేయడం నివారణపై పటిష్ట మైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాల ను అరికట్టేందుకు ప్రతిచోట్ల ముఖ్యంగా విద్యా సంస్థల గోడల పై టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు. దీనికోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు 14500 టోల్ ఫ్రీ నంబర్లను ప్రదర్శించాలన్నారు. మాధకద్రవ్యాలు నిరోధానికి మండల స్థాయి గ్రామస్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం, రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 14500 టోల్ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ఈ నెంబర్ అందరికీ తెలిసేలా ప్రదర్శించేలా తగిన చర్యలు చేపట్టాలని విద్యా శాఖ అధికారులకు ఆదేశించారు. రైలు బస్సులలో మత్తు పదార్థాల రవాణా గుర్తించిన వెంటనే ఆర్టీసీ, రైల్వే సిబ్బంది పోలీసు కు సమాచారం ఇవ్వాలని రైల్వే ప్రజా రవాణా సంస్థల అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని

సమీక్షా సమావేశంలో కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



గూర్చి రిహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాల నిఘాపై, రవాణా అరికట్టెందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. మన జిల్లాలో గంజాయి పంటను సమూలంగా నాశనం చేశామని తెలిపారు. పోలీసులు, ప్రత్యేక బృందాలు, ఇంటెలిజెన్స్ వర్గాలు నిరంతరం నిఘాలో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సీపట్నం గొలిగొండ కేడీపేట మొదలైన చోట్ల ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్, అనకాపల్లి,నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారులు చిన్నికృష్ణ, జయరాం, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి. శ్రీనివాసరావు, కె.ప్రవీణ్ కుమార్, జిల్లా సిఐలు, రైల్వే ఆర్టీసీ పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Date: 04/04/2023, Edition: Visakhapatnam, Page: 16
Source : https://epaper.prabhanews.com/

# Formulate monthly action plan to tackle narcotics issue, Collector tells officials

'Conduct awareness campaigns in schools and colleges. Mandal-level committees should be appointed. Take strict action against those selling drugs'

**The Hindu Bureau**
ANAKAPALLI

District Collector P. Ravi Subhash has asked the officials to formulate a monthly action plan to tackle narcotic drugs issue.

He said that focus should be laid on transportation, production and sale of drugs.

He conducted a meeting to discuss the action plan with Superintendent of Police S. Gowthami and officials from departments concerned here on Monday.

Mr. Ravi Subhash has asked the officials to conduct awareness campaigns in schools, colleges and other educational institutions on the consequences of using narcotic drugs.

He said that every educational institution should display hoardings and flexis to create awareness about the drugs and also toll-free number 14500 to contact in case students come across such cases. Mandal-level committees should be appointed in the district, he said.

The Collector also sought involvement of NGOs in the fight against drugs.

He has also asked the police to identify shops selling such drugs. Strict action should be taken against those who are found selling these drugs, especially to minors, he said.

Ms. Gowthami explained about the steps being taken by the district police to tackle narcotic drugs issue in the district. She said that all the ganja saplings in the district were already destroyed.

Joint Commissioner (Customs), Mohammed Ali, officials from the Health Department, RTC, revenue, DSPs and others were present.

ఈనాడు
epaper.eenadu.net

# పోలీసు సేవలు మరింత చేరువ

★ 34 స్టేషన్లలో ఈ-మల్కానా విధానం

★ ఎస్పీ గౌతమి సాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లావాసులకు పోలీస్ సేవలను మరింత చేరువ చేసేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ గౌతమి సాలి తెలిపారు. అనకాపల్లి జిల్లాగా ఏర్పడి ఏప్రిల్ 4కి ఏడాది పూర్తయింది. జిల్లాకు మొట్టమొదటి ఎస్పీగా నియమితులైన గౌతమి ఏడాదిలో సాధించిన ప్రగతిపై సోమవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పరిధిలో 78 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 16వ నంబరు జాతీయ రహదారితోపాటు రాష్ట్ర రహదారిలో రోడ్డు ప్రమాదాలు నివారించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. పోలీస్‌పరంగా జిల్లావాసులకు అందిస్తున్న సేవల గురించి ఆమె మాటల్లోనే..

'జిల్లాలో జాతీయరహదారి పరిధి ఎక్కువగా ఉండడంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. వీటిని తగ్గించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో నెలకోసారి రహదారి భద్రత సమావేశాలను ఏర్పాటుచేసి నివారణ చర్యలు చేపట్టాం. 2021-22లో జిల్లాలో 748 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 2022- 23లో వాటిని 696కి తగ్గించగలిగాం. మొదటి దశలో ఒకేచోట ఎనిమిది కంటే ఎక్కువ ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించాం. 37 బ్లాక్ స్పాట్లలో జాతీయ రహదారి, ఆర్అండ్‌బీ, పోలీస్ విభాగాల సౌజన్యంతో రక్షణ చర్యలు చేపట్టాం. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. రెండో విడతలో ఐదు నుంచి ఎనిమిది రోడ్డు ప్రమాదాలు జరిగిన 43 ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టనున్నాం.

★ జిల్లా పరిధిలోని 34 స్టేషన్ల పరిధిలో జిల్లా ఏర్పడే సమయానికి 16,307 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని తగ్గించుకుంటూ వచ్చాం. ప్రస్తుతం 5,573 కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని త్వరితగతిన ఛేదిస్తాం. హత్య, చోరీ కేసుల్లో నిందితులను పట్టుకోవడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం



పోగొట్టుకున్న ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ గౌతమి (పాత చిత్రం)

★ ప్రజలకు ఏ కష్టం వచ్చినా పోలీస్ స్టేషన్‌కి వస్తే వెంటనే తగిన సాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సిబ్బందికి సూచించాం. ముఖ్యంగా అన్యాయం జరిగి స్టేషన్‌కి వస్తే కచ్చితంగా న్యాయం జరుగుతుందన్న భరోసాను ప్రజలకు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్ సేవలను ప్రజలకు వివరించేలా.. సైబర్ మోసాల బారిన పడకుండా, మహిళలపై జరిగే వేధింపులు, దాడులు అరికట్టేలా చైతన్యం తీసుకురావడానికి చైతన్య ప్రచార రథాన్ని గతేడాది ప్రారంభించాం. స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈ వాహనంతో ప్రచారం చేయిస్తున్నాం.

★ స్టేషన్‌లో ఉండే చోరీల సొత్తు వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేస్తూ ప్రతి వస్తువుకు బార్‌కోడ్‌ను పెట్టేలా ఈ-మల్కానా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌కు పెట్టాం. గతంలో అనకాపల్లి, నర్సీపట్నం స్టేషన్లలో ఈ విధానం ఉండేది. ఇప్పుడు జిల్లాలోని 34 పోలీస్‌స్టేషన్లలో ఈ-మల్కానా అమలవుతోంది.

★ జిల్లాలో గంజాయి రవాణా అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ఎప్పటికప్పుడు పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది దీనిపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. 200 కేసుల్లో 20,719 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న దహనం చేశాం. గంజాయి కేసుల్లో చిక్కిన నిందితులు, బెయిల్‌పై తిరుగుతున్న వారి కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నాం.

★ జిల్లాలో మద్యం అనధికార అమ్మకాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. జిల్లాలో స్వాధీనం చేసుకున్న 40వేల బాటిళ్లను రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశాం. నాటుసారా తయారీ, అమ్మకందారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఏడాదిలో 2,500 కేసులు నమోదుచేసి 13 వేల లీటర్ల నాటుసారా సీజ్ చేశాం. 10,382 మంది బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్నట్లు గుర్తించి కేసులు పెట్టాం. డ్రంక్ డ్రైవ్ కేసులు ఏడాదిలో 4 వేలు నమోదు చేశాం'

**నమోదు చేశాం.**

సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఘటనలు ఎక్కువైన నేపథ్యంలో వాట్సాప్‌లో ఫిర్యాదు చేస్తే వాటిని వెతికి పట్టుకునేలా సాంకేతికతను జోడించి ప్రజలకు సేవలందిస్తున్నాం. 95052 00100కి వాట్సాప్‌లో ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకునేలా ఐటీ కోర్ సిబ్బందితో చర్యలు తీసుకుంటున్నాం ఇప్పటి వరకు పోగొట్టుకున్న 250కి పైగా సెల్‌ఫోన్లు తిరిగి యజమానులకు అందజేశాం' – ఎస్పీ.గౌతమి

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం

- కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి
- కలెక్టరేట్ స్పందనకు 189 అర్జీలు

తుమ్మపాల: అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయనతోపాటు జేసీ కల్యాణకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు వచ్చిన ప్రతి ఫిర్యాదును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కారం చేయాలన్నారు. తిరస్కరిస్తున్న వాటికి స్పష్టమైన సమాధానం ఇవ్వాలన్నారు. ఏపీ సేవ పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులపై సంబంధిత అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో క్వాలిటీ డిస్పోజల్ పెరగాలన్నారు. ఈ వారం మొత్తం 189 అర్జీలు నమోదయ్యాయి. అత్యధికంగా రెవెన్యూ సంబంధిత సమస్యలు ఉన్నాయి. డీఆర్వో పి.వెంకటరమణ స్పందన నమోదు కేంద్రం వద్ద దివ్యాంగులను, వృద్ధులను కలిసి వారి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**బ్యాక్‌లాగ్ పోస్టులు పెంచాలి..**

దివ్యాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులు కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఉద్యోగాల్లో పది లోపు రోస్టర్ పాయింట్ తీసుకురావాలన్నారు. జీవో నంబరు 99 ద్వారా శారీరక దివ్యాంగులకు నోటిఫికేషన్ సవరణ చేయాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, జేసీ కల్యాణకుమారి

**జీవనాధారంగా మా గ్రామంలోనే భూమి ఇవ్వండి**

ఇటీవల తన కుమారుడు హత్యకు గురైన నేపథ్యంలో నాకు జీవనాధారంగా 20 కిలోమీటర్ల దూరం గోపాలపట్నంలో కొండపోడు ప్రభుత్వం కేటాయించింది. ఇది సాగుకు అనుకూలంగా లేదని, మహిళగా నా పరిస్థితి అర్థం చేసుకుని మా గ్రామంలోనే సర్వే నెం.28-6, 49లో 8, 9, సీతారాంపురంలో 71-1లో ప్రభుత్వ భూమిని మంజూరు చేయాలని కలెక్టర్‌ను పాయకరావుపేట మండలం పీఎల్‌పురం గ్రామానికి చెందిన వి.మరియమ్మ కోరింది.

**పౌల్ట్రీ ఏర్పాటుతో తీవ్ర ఇబ్బందులు**

అనకాపల్లి మండలం గొలగాం పంచాయతీ దుర్గానగర్ కాలనీ సమీపంలో పౌల్ట్రీ వ్యర్థాలను వేస్తున్నారని, తక్షణమే దాన్ని నిలిపివేయాలని సంబంధిత గ్రామస్తులు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తహసీల్దారుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.



కొండ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలంటూ నిరసన చేస్తున్న గ్రామస్తులు

**ప్రభుత్వ భూమిలో అనధికార లేఅవుట్**

అనకాపల్లి మండలం శంకరం సరిహద్దు రేబాక గ్రామ సర్వే నంబరు.99 కొండను చదును చేసి వేసిన అనధికార లేఅవుట్, భవన నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని శంకరం గ్రామస్తులు స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కొండను చదునుతోపాటు గ్రావెల్ తరలింపు, ప్లాట్ల విక్రయాలు చేస్తు భారీ భవన నిర్మాణాలపై కొంత కాలంగా ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని కలెక్టరేట్ గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆక్రమణదారులతో కుమ్మక్కై తప్పుడు ఎల్‌పీసీలు మంజూరు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే నంబర్లు 99, 98 కొండపై పూర్వకాలంగా ఉంటున్న మా పాకలను దౌర్జన్యంగా జేసీబీలతో తొలగించారని, ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్నారని రేబాక గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

## అయినా సదరం ఇవ్వడం లేదు



గతేడాది ప్రమాదంలో రెండు కాళ్లూ విరిగిపోయాయి. సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి నాలుగు నెలలు కావస్తున్న అధికారులు మంజూరు చేయడం లేదని గొలుగొండ మండలం కేడీపేటకు చెందిన పీపీ రమణ వాపోయాడు. తన కుమారుడి సహాయంతో కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. సదరం సర్టిఫికెట్ లేకపోవడంతో వైఎస్సార్ బీమా రాలేదని, పింఛన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

**ఎస్పీ స్పందనకు 22 అర్జీలు**

అనకాపల్లి టౌన్: ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి 22 అర్జీలు వచ్చినట్లు ఎస్పీ గౌతమి సాలి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను తెలుసుకుని, అప్పటికప్పుడే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. చట్టపరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూతగాదాలు, చీటింగ్ తదితర అర్జీలు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు.

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net



**మాలాంటి వారికి ఇబ్బందే.. :** మా భూమిని దగ్గర బంధువే తన పేరును ఆన్‌లైన్‌లో నమోదుచేయించుకున్నాడు. దీనిపై నర్సీపట్నంలో ఫిర్యాదు చేశాం. స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చాం. గొలుగొండ మండలం నుంచి నేను, నా కుమార్తె, మనవరాలితో కలసి ఇక్కడికి వచ్చాం. బస్సులో దిగాక కార్యాలయానికి చాలా దూరం నడవాల్సి వచ్చింది. ప్రయాణ వసతులు కల్పిస్తే మాలాంటి వాళ్లకి ఇబ్బందులు తొలగుతాయి.
– సింగంపల్లి లక్ష్మి, పోలవరం, గొలుగొండ మండలం



**తిరగలేకపోతున్నాం.. :** మాకు 40 సెంట్ల భూమి ఉంది. పక్కనున్న వాళ్లు దీన్ని ఆక్రమిస్తున్నారు. ఫిర్యాదు చేయడానికి అనకాపల్లి వరకు బస్సులో వచ్చాను. అక్కడి నుంచి శంకరం వరకు ఆటోలో వచ్చినా కార్యాలయానికి నడుచుకుంటూ రావాల్సి వచ్చింది. కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు వెళ్లడానికి రవాణా సదుపాయం లేదు. స్పందన సమయంలోనైనా కార్యాలయాలకు వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని కల్పించాలి
– కె.తలుపులు, ఎస్.రాయవరం

జిల్లా ఏర్పడి ఏడాదైనా **అవే అవస్థలు**

# పెరిగింది పర్యవేక్షణే.. సేవలు అంతంతే!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి, న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం/గ్రామీణం

**పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలు ఏర్పడి ఏడాది పూర్తికావచ్చింది. ఎన్నో ఆశలు, ఆంకాంక్షలతో ఏర్పడిన ఈ కొత్త జిల్లాలను ఇంకా బాలరిష్టాలు వీడడం లేదు.**

కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను వసతి వెతలు వెంటాడుతున్నాయి.. కొత్తగా ఒక్క పోస్టు మంజూరు చేయకుండా ఉమ్మడి జిల్లాలో ఉన్న సిబ్బందినే సర్దుబాటు చేయడంతో చాలా శాఖల్లో మానవ వనరుల కొరత కనిపిస్తోంది. ప్రభుత్వ శాఖల విభజన, ఆస్తుల పంపకంలో స్పష్టత లేక ఇంకా కొన్ని కార్యాలయాలు విశాఖ నుంచే కార్యకలాపాలు, పెత్తనం చెలాయిస్తున్నాయి. ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో పరిపాలనా కేంద్ర బిందువైన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు జనావాసాలకు దూరంగా రవాణా సదుపాయాల్లేని చోట ఏర్పాటు చేశారు. వాటిలో పనిచేసే ఉద్యోగులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వారం వారం ఉన్నతాధికారులకు తమ గోడు చెప్పుకొనేందుకు స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు అవస్థలు పడుతున్నారు. సుపరిపాలన కోసం చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణతో అధికారుల పర్యవేక్షణ పెరిగిందే తప్ప ప్రజలకు అందే సేవలపై పెద్దగా ప్రభావం చూపలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అర్జీ పెట్టుకోవాలంటే అవస్థలు పడాల్సిందే..**

అనకాపల్లి జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో ఎవరైనా అర్జీ పెట్టుకోవాలనుకుంటే సొంత వాహనమైనా ఉండాలి.. లేదా రెండు మూడు కి.మీ నడిచే ఓపికైనా ఉండాలి. పట్టణానికి దూరంగా శంకరంలోని మారుమూలన ఈ రెండు కార్యాలయాలు ఏర్పాటుచేశారు. ఈ ప్రాంతానికి వెళ్లాలంటే అనకాపల్లి- ఆనందపురం రోడ్డులోని శంకరం వద్ద బస్సు దిగి కార్యాలయాలకు నడుచుకుంటూ వెళ్లాలి. ఆటో సౌకర్యం లేదు. సొంత కారు, ద్విచక్రవాహనాలను ఉన్నవారు మాత్రమే కార్యాలయాలకు సులభంగా వెళ్లగలుగుతున్నారు. సోమవారం వేళలో స్పందన కార్యక్రమానికి వచ్చేవారు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.. అందరికీ అందుబాటులో సమీకృత కలెక్టరేట్ నిర్మిస్తామని నాలుగైదు చోట్ల స్థలాలు పరిశీలించారు. ఇప్పటివరకు ఎక్కడ నిర్మించేది ఖరారు చేయలేదు. కొత్త భవనం నిర్మించి అందులోకి వెళ్లడానికి నాలుగైదేళ్లు పడుతుంది. అప్పటి వరకు ఈ అవస్థలు తప్పవని సంబంధిత ఉద్యోగులే చెబుతున్నారు.

**అద్దె భవనాలు.. అరకొర సదుపాయాలు..**

విశాఖ నుంచి అనకాపల్లికి జిల్లా కార్యాలయాలను తరలించినా వాటికి ఎక్కడా సొంత భవనాలు లేవు. డీఎంహెచ్‌వో కార్యాలయాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రిలోని పైభాగంలో ఒక బ్లాక్‌లో ఏర్పాటుచేశారు. తగినంత వసతి లేకపోయినా సర్దుబాటు చేసుకుని పని చేసుకుంటున్నారు. ఎంఈవో కార్యాలయాన్ని ఖాళీచేయించి అందులో డీఈవో కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇక్కడ పది మంది సిబ్బంది కూర్చోవడానికి కూడా ఖాళీలేదు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయాన్ని మూసేసిన ఓ పాడుబడిన వసతిగృహంలో ఏర్పాటు చేసుకున్నారు. ఐసీడీఎస్, గనుల శాఖ, అబ్కారీ, ఎస్‌ఈబీ బీసీ సంక్షేమ సంఘ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. అనకాపల్లి నడిబొడ్డున విలువైన స్థలాలు ఉన్నాయి. ఇక్కడ మల్టీ కాంప్లెక్స్‌లో భవనాలు నిర్మిస్తే జిల్లా కార్యాలయాలను చాలా వరకు భవనాల్లో ఏర్పాటుచేసుకోవచ్చు.



ప్రారంభానికి నోచుకోని ఆర్డీవో కార్యాలయ నూతన భవనం



కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవం (పాతచిత్రం)

**అదే స్పందన..**

కలెక్టరేట్‌లో స్పందన అర్జీలు పెడుతున్నా, సరైన పరిశీలన లేకుండానే గడువులోగా పరిష్కరించినట్లో, తిరస్కరించినట్లో చూపించేస్తున్నారు. దీంతో ఒకసారి అర్జీ పెట్టుకున్న వారే మరలా మరలా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. భూ సమస్యలకు సర్వే జరుగుతుంది, సమస్య పరిష్కారం అవుతుందనే సమాధానంతోనే పరిష్కారం అయినట్లు చూపిస్తున్నారని అర్జీదారులు ఆవేదన చెందుతున్నారు.

**ఇంకా అన్నీ అక్కడి నుంచే..**

ఎస్సీ బీసీ కార్పొరేషన్లు, సెట్విస్ వంటి శాఖలు ఇంకా విశాఖ జిల్లా కేంద్రం నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈపీడీసీఎల్, జలవనరులు, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల్లో ఎస్‌ఈ క్యాడర్ కార్యాలయాలన్నీ ఉమ్మడి జిల్లా కేంద్రంగానే సేవలందిస్తున్నాయి. వాటితో పని ఉన్నవారంతా విశాఖపట్నం వెళ్లాల్సి వస్తోంది. డీఆర్‌డీఏ పీడీ పోస్టు ఉన్నా ఆర్థిక పరమైన ఏ అవసరానికైనా ఇంకా విశాఖపైనే ఆధారపడాల్సి వస్తోంది.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# ఏడాదైనా బాలారిష్టాల్లోనే..!



## గాడిన పడని అనకాపల్లి జిల్లా పాలన

- అద్దె భవనాల్లోనే కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్ సహా అత్యధిక కార్యాలయాలు
- అరకొర వసతితో ఉద్యోగుల ఇక్కట్లు
- కొనసా..తున్న సిబ్బంది సర్దుబాటు
- మంజూరుకాని నిధులు.. సాగని అభివృద్ధి పనులు





అద్దె భవనాల్లో ఉద్యోగులు ఇరగాటు

## అందరి సహకారంతో ప్రగతి పథంలో జిల్లా

- 95 శాతం స్పందన అర్జీలకు మోక్షం



ABN ఆంధ్రజ్యోతి

# ఏడాదైనా బాలారిష్టాల్లోనే..!

... 5వ పేజీ తరువాయి

హోదా కల్పించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొంతమంది సిబ్బందిని నియమించారు. కానీ విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ప్రాజెక్టు డైరెక్టర్ ఒక్కరే ఉన్నారు.

## స్పందన అంతంతే...

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రజలు అందజేస్తున్న అర్జీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పలు శాఖల అధికారులు శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తే, ఇక్కడ స్వీకరించిన అర్జీలను తిరిగి ఆయా మండలాలకు పంపుతున్నారని, దీంతో సమస్య మళ్లీ మొదటికే వస్తున్నదని పలువురు అర్జీదారులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా భూ వివాదాలు, వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన అర్జీలు పరిష్కారం కావడంలేదని అంటున్నారు. పలు మండలాల్లో అధికార పార్టీ నేతల భూ కబ్జాలపై ప్రజలు అందిస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

Date: 04/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8

Source : https://epaper.andhrajyothy.com

వార్త

# మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు సాగుచేయడం, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కు పాదం మోపాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్‌ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ గౌతమిశాలితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. గంజాయి వంటి పంటలు సాగుచేయడం, రవాణా చేయడం విచారణపై పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలను అరికట్టేందుకు ప్రతి చోట్ల ముఖ్యంగా విద్యాసంస్థల గోడలపై టోల్‌ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు. దీనికోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలన్నారు. మత్తుకల్గించే పదార్థాలను రవాణా చేసి వారి మీద విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం,రవాణా జరుగుతున్నట్టు తెలిపిన వెంటనే 14,500 టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్‌చేయాలన్నారు. ఈ నెంబర్ అందరికి తెలిసేలా ప్రదర్శించేలా గతిన చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. రైలు,బస్సులలో మత్తుపదార్థాల రవాణా గుర్తించిన వెంటనే ఆర్టీసి, రైల్వే సిబ్బంది పోలీస్‌కు సమాచారం ఇవ్వాలని రైల్వే ప్రజారవాణా సంస్థల అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలను బానిసలైన వారిని గురించి రిహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో నిర్వహించే పౌరహక్కుల అవగాహన సదస్సుల్లో కూడా ఈ విషయాన్ని ప్రజలందరికి తెలియజేయాలన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ గౌతవిశాలి మాట్లాడుతూ మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల విక్రయాల నిఘాపై, రవాణా అకికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. మన జిల్లాలో గంజాయి పంటనుసమూలంగా నాశనం చేశామని తెలిపారు. పోలీసులు,ప్రత్యేక బృందాలు, ఇంటిలిజెన్స్ వర్గాలు నిరంతరం నిఘాలో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సీపట్నంగొలుగొండ జెడిపేట మొదలైన చోట్లప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ్‌భాస్కర్, అనకాప్లి,నర్సీపట్నం, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారులు చిన్నికృష్ణ,జయరాం, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు,అదనపు ఎస్పీ(క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, డిఎస్పీలు మళ్ళ మహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.ప్రవీణ్‌కుమార్ జిల్లా సిఐలు, రైల్వే ఆర్టీసి, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Date: 04/04/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 11
Source : https://epaper.vaartha.com/

# సంతృప్తికర ఫలితాలు

◆ కలెక్టరేట్‌లో ఈ - ఆఫీసు ద్వారా సేవలు ◆ 80 పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్
◆ ప్రథమ స్థానంలో ఆక్వా జోన్ ◆ రెండో స్థానంలో జగనన్న పాలవెల్లువ
◆ పురోగతిలో ఇళ్ల నిర్మాణం ◆ 95 శాతం 'స్పందన'
◆ అనకాపల్లి జిల్లాకు ఏడాది సందర్భంగా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి


కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

ఏడాది కాలంలో సంతృప్తికర ఫలితాలు సాధించామని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అన్నారు. ప్రభుత్వ శాఖాధిపతులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిర్దేశిత పథకాలను అమలుచేయడంలో మంచి కృషి జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పడి మంగళవారం నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం తనను కలిసిన విలేకరులతో ఈ ఏడాది అనుభవాలు, సాధించిన ఫలితాలు, ముందున్న కర్తవ్యాలను ఆయన వివరించారు. కొత్త జిల్లాలో పని, పరిపాలన, సేవలు అందించడానికి కొంతసమయంతీసుకున్నా, అన్ని శాఖల పని గాడిలో పడ్డంతో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతున్నామన్నారు. జిల్లాలో ఉగాది నాటికి 10,760 ఇళ్ల నిర్మాణాలకుగానూ పదివేల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయగలిగామన్నారు. ఏడాదిలో జరిగిన 52 స్పందన కార్యక్రమాల్లో వచ్చిన 17,098 దరఖాస్తుల్లో 350 మినహా అన్ని సమస్యలూ పరిష్కారమయ్యాయన్నారు. పరిష్కారంకాని వాటిలో ఎక్కువభాగం వ్యక్తిగత, కుటుంబ భూ వివాదాలు వంటివి వున్నాయన్నారు. కలెక్టరేట్‌లో వంద శాతం ఈ - ఆఫీసు ద్వారా సేవలందిస్తున్నామన్నారు. తహశీల్దార్ కార్యాలయాలు, రెండు ఆర్‌డిఒ కార్యాలయాల్లో ఈ - ఆఫీసుల నుంచి శత శాతం సేవలు ఆరు నెలల్లో ప్రారంభమవుతాయన్నారు. 22 ఎ సమస్యల పరిష్కారం గతం కంటే వేగంగా జరుగుతోందన్నారు. అగ్రికల్చరల్ మోనటరింగ్, ఇండస్ట్రియల్ ప్రమోషన్, రహదారి భద్రత, సాంఘిక సంక్షేమ శాఖలు సహా వివిధ శాఖల మిగతా 2లో..

Date: 2023-04-04, Edition:Anakapalli, Pg.No: 1
Source: https://epaper.prajasakti.com

## సంతృప్తికర ఫలితాలు

జిల్లా స్థాయి సమావేశాలు సకాలంలో నిర్వహించి, లక్ష్యాలు ఏర్పర్చుకొని పనిచేయడంతో ఆ మేరకు ప్రగతి కనిపిస్తోందన్నారు.

రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి అన్ని కొలమానాల్లో అనకాపల్లి జిల్లా ఐదో స్థానంలో ఉందన్నారు. 80 పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ పూర్తయిందని, మిగిలిన పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు. 143 గ్రామాల్లో భూముల రీ సర్వే పూర్తయిందన్నారు. జగనన్న పాల వెల్లువ పథకం అమల్లో 148 కేంద్రాల ద్వారా రోజుకు 20 వేల లీటర్ల పాలుసేకరించి రెండో స్థానంలో వున్నామన్నారు. జిల్లా భౌగోళిక విస్తీర్ణం తక్కువ కావడంతో పర్యవేక్షణ పెరిగిందన్నారు. 250 గ్రామ సచివాలయాలను సందర్శించానన్నారు. భవిష్యత్తులో గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలకు సేవలందించడం, సమస్యలకు పరిష్కారం లభించేలా వాటిని తీర్చిదిద్దాల్సివుందన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందన్నారు. మాతా, శిశుమరణాల నియంత్రణకు గర్భిణులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఆక్వా జోన్ అమల్లో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. పెట్రోలియం యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ స్థల సమస్య పరిష్కారం చేయడంతో నిర్మాణాలు ప్రారంభమయ్యాయన్నారు.

## పర్యవేక్షణ పెంచగలిగాం

**గౌతమి శాలి, ఎస్పి, అనకాపల్లి జిల్లా**



'రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. జనవరి నుంచి మార్చి వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. రహదారి ప్రమాద ప్రదేశాలను గుర్తించి అవగాహన కల్పిస్తున్నాం. అన్యాయం జరిగితే చెప్పుకొనేందుకు వెనుకడుగువేయొద్దని చెబుతున్నాం. తప్పుచేయడానికి భయపడాలి. అన్యాయం జరిగితే ధైర్యంగా చెప్పడానికి పోలీసు స్టేషన్‌కు అందరూ రావాలి. ఆ తరహా అవగాహన, ఆలోచన పెంపొందిస్తున్నాం. త్వరితగతిన ఛార్జిషీట్ వేయడానికి పరిమితంకాకుండా కోర్టు మోనటరింగ్ సిస్టమ్‌ను బలోపేతం చేశాం. అందువల్ల శిక్షలు పెరుగుతున్నాయి. లైంగిక వేధింపులు, ర్యాగింగ్ జరగకుండా క్యాంపస్ కమిటీలు ఏర్పాటుచేశాం. గంజాయి రవాణా, అమ్మకాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నాం. గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంతో పాటు గంజాయి ఎవరి నుంచి ఎవరి ద్వారా, ఎక్కడకు తీసుకెళ్తున్నారన్న వివరాలు సేకరించి కేసులు నమోదు చేస్తున్నాం. కొత్త జిల్లాలో అత్యంత దగ్గరగా పర్యవేక్షించే అవకాశం రావడంతో మంచి సేవలు అందించగలుగుతున్నాం' అని ఎస్పి గౌతమి శాలి మీడియాకు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా ఆవిర్భవించి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో ఆమె మాట్లాడారు.

# మాదక ద్రవ్యాలపై పోలీసులు ఉక్కుపాదం





- జిల్లా స్థాయి ఎన్కార్డ్ సమావేశంలో వెల్లడి
- సమావేశాన్ని హాజరైన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి
- సాగు, రవాణా నివారణకు పటిష్ట ప్రణాళికలు
- మత్తుపదార్థాలను విక్రయ ప్రాంతాలపై నిఘా
- వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహనా కార్యక్రమాలు
- 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి

**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 3:** మాదక ద్రవ్యాలు సాగు చేయడం, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ %పిం% గౌతమి శాలి ఐపీఎస్., తో కలిసి పోలీసు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. గంజాయి వంటి పంటలు సాగు చేయడం, రవాణా చేయడం నివారణపై పటిష్ట మైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాల ను అరికట్టేందుకు ప్రతిరోట్ల ముఖ్యంగా విద్యా సంస్థల గోడల పై టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు. దీనికోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలన్నారు. మత్తు కల్గించే పదార్థాలను రవాణా చేసే వారి మీద విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ, విద్యాసంస్థల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు 14500 టోల్ ఫ్రీ నంబర్లను ప్రదర్శించాలన్నారు. మరకద్రవ్యాలు నిరోధానికి మండల స్థాయి గ్రామస్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం, రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 14500 టోల్ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ఈ నెంబర్ అందరికీ తెలిసేలా ప్రదర్శించేలా తగిన చర్యలు చేపట్టాలని విద్యా శాఖ అధికారులకు ఆదేశించారు. రైలు బస్సులలో మత్తు పదార్థాల రవాణా గుర్తించిన వెంటనే ఆర్టీసీ, రైల్వే సిబ్బంది పోలీసు కు సమాచారం ఇవ్వాలని రైల్వే ప్రజా రవాణా సంస్థల అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తి రిహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నిర్వహించే పౌర హక్కుల అవగాహన సదస్సుల్లో కూడా ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియ జేయాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ ఎమ్మెస్ గౌతమి శాలి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల విక్రయాల నిఘాపై, రవాణా అరికట్టిందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. మన జిల్లాలో గంజాయి పంటను సమూలంగా నాశనం చేశామని తెలిపారు. పోలీసులు, ప్రత్యేక బృందాలు, ఇంటెలిజెన్స్ వర్గాలు నిరంతరం నిఘాలో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సీపట్నం గొలిగొండ కేడీపేట మొదలైన చోట్ల ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కస్టమ్స్ జాయింట్ కమిషనర్ శ్రీ మహమ్మద్ అలీ ఐఆర్ఎస్., జీఎస్టీ డిప్యూటీ కమిషనర్, కోస్ట్ గార్డ్, సెబ్ అధికారులు, అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్, అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారులు చిన్ని కృష్ణ, జయరాం, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.ప్రవీణ్ కుమార్, జిల్లా సిబ్బంది, రైల్వే ఆర్టీసీ పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

# కొత్త జిల్లాలో సత్వర న్యాయం : ఎస్పీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి నూతన జిల్లాగా ఏర్పడ్డాక స్పందనలో ఫిర్యాదులు చేసి సత్వర న్యాయం పొందడానికి మరింత అవకాశం లభించిందని ఎస్పీ గౌతమి సాలి తెలిపారు. కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఫిర్యాదుదారులతో ఆమె మాట్లాడారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు వివరాలు పంపి చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలని సూచించారు. సోమవారం స్పందనలో 22 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో భూ తగాదాలు, చీటింగ్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.



Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

# అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 22 ఫిర్యాదులు

అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 3న జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి, స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా భూతగాదాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

Date: 04/04/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 11
Source : https://epaper.vaartha.com/

సాక్షి

# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

- పక్కాగా మత్తు పదార్థాల నిరోధం
- అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు
- కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆదేశం

**తుమ్మపాల:** మాదకద్రవ్యాల సాగు, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ గౌతమి సాలితో కలిసి ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. ఇటువంటి పదార్థాలు విక్రయించే షాపులపై నిఘా పెట్టి కేసులు పెట్టాలన్నారు. మైనర్లకు మద్యం, పొగాకు గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు 14500 టోల్‌ఫ్రీ నంబర్లు ప్రతి చోట ప్రదర్శించాలన్నారు. రైలు, బస్సులలో మత్తు పదార్థాలు గుర్తించిన వెంటనే ఆయా సిబ్బంది పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తుకు బానిసలైన వారు ఆ ఊబి నుంచి బయటపడేందుకు రీహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్పీ గౌతమి సాలి మాట్లాడుతూ మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల విక్రయాలపై పూర్తి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో గంజాయి పంటను సమూలంగా నాశనం చేశామన్నారు. ముఖ్యంగా నర్సీపట్నం, గొలుగొండ, కేడీపేట ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, కస్టమ్స్ జాయింట్ కమిషనర్ మహమ్మద్ అలీ, ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరాం, డీఎంహెచ్‌వో హేమంత్, వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు, అదనపు ఎస్పీ క్రైం పి.సత్యనారాయణ, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 7
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

**కలెక్టరేట్, న్యూస్‌టుడే:** మాదకద్రవ్యాల సాగు, రవాణా, అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ రవి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం మాదక ద్రవ్యాల నిరోధకశాఖ రూపొందించిన సంయుక్త కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణకు నెలవారీ ప్రణాళిక రూపొందించాలన్నారు. గంజాయి సాగు, రవాణాపై నిఘా పెంచాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, విద్యాసంస్థల్లో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు వీలుగా 14500 టోల్ ఫ్రీ నంబరుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, విద్యాసంస్థల గోడలపై ఈ నంబరు ప్రదర్శించాలని చెప్పారు. మాదక ద్రవ్యాల నిరోధానికి మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. రైలు, బస్సులలో మత్తుపదార్థాల రవాణా గుర్తిస్తే తక్షణమే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్పీ గౌతమి సాలి మాట్లాడుతూ మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల విక్రయాల, రవాణా అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. జిల్లాలో గంజాయి పంటను సమూలంగా నాశనం చేశామన్నారు. ముఖ్యంగా నర్సీపట్నం, గొలుగొండ, కృష్ణదేవిపేట మొదలైన చోట్ల ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు విజయ్ భాస్కర్, సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్‌డీఓలు, వైద్య, వ్యవసాయ అధికారులు, రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్, ఎస్ఈబీ, కోస్టు గార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

» స్పందన కార్యక్రమంలో కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జేసీ కల్యాన కుమారి

అనకాపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని ఆయా శాఖల అధికారులు పరిశీలించి నిర్లక్ష్యం చేయకుండా అర్జీదారులకు తగిన న్యాయం చేయాలని అధికారులను కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ప్రజా సమస్యలపై పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 189 మంది నుంచి ఫిర్యాదులను కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ కల్యాన కుమారి స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి సమస్యలపై అర్జీలు సేకరించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి మాట్లాడుతూ అర్జీలు అందిన 24 గంటల్లో వాటిని పరిశీలించి పరిష్కరించవచ్చా? లేక తిరస్కరించవచ్చా అనేది నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒక అర్జీని తిరస్కరించాల్సి వస్తే సరైన కారణాలు చెప్పేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. దరఖాస్తుదారుడి సమస్యను తెలుసుకోకుండా తిరస్కరిస్తే సహించేది లేదన్నారు. ఏపీ సేవ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్పందనలో సోమవారం అందిన ఫిర్యాదుల్లో ప్రధానంగా అనకాపల్లి మండలం రేబాక గ్రామ సర్వే నంబర్ 99లో ప్రభుత్వ భూమిలో అద్వే అనే పేరుతో అనధికార లేఅవుట్, అక్రమ నిర్మాణాలను పీఆర్‌డీ ప్రోత్సహిస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల సంఖ్యను పెంచాలని, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వేల సంఖ్యలో దివ్యాంగులైన నిరుద్యోగులుంటే పదుల సంఖ్యలో నియామకాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, పోస్టుల సంఖ్యను పెంచాలని దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామినాయుడు, సభ్యులు భాస్కరరావు, ధనలక్ష్మి, అన్నపూర్ణ, కృష్ణవేణి తదితరులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

### జిల్లా ఎస్పీకి అందిన 22 ఫిర్యాదులు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ గౌతమి శాలి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 22 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

Date: 04/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## ఉద్యోగిని నుంచి 16.15 లక్షల దారిదోపిడీ

మాకవరపాలెం, న్యూస్‌టుడే: జడ్.గంగవరం పంచాయతీ కార్యదర్శి, శెట్టిపాలెం సచివాలయ ఇన్‌ఛార్జి సంక్షేమ సహాయకురాలు నవ్యశ్రీని గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించి రూ.16.15 లక్షల నగదుతో ఉడాయించారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును నేరవిభాగానికి అప్పగించారు. పింఛను దారులకు పంపిణీ చేసేందుకు మాకవరపాలెం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి రూ.16.15 లక్షలు నవ్యశ్రీ డ్రా చేశారు. సోమవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఆ డబ్బుతో ద్విచక్రవాహనంపై శెట్టిపాలెం బయల్దేరారు. దుంగలవానిపాలెం సమీపంలో గుర్తుతెలియని ఇద్దరు యువకులు నంబరు ప్లేట్ లేని నలుపురంగు బైక్‌పై వచ్చి ఆమెను అడ్డగించారు. నగదు బ్యాగు లాక్కుని పారిపోయారు. ఏఎస్పీ (క్రైం) సత్యనారాయణ బాధితురాలు నవ్యశ్రీని తీసుకెళ్లి రాత్రి 10.00 గంటలకు ఘటనా స్థలిని పరిశీలించారు.



ఏఎస్పీకి ఘటనను వివరిస్తున్న నవ్యశ్రీ

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఆంధ్రప్రభ



సబ్బవరం, ఏప్రిల్ 3 (ప్రభ న్యూస్) : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. అనకాపల్లి జిల్లా కలక్టర్ రవి పఠాన్ శెట్టి, డీఎస్పీ శ్రీనివాసరావులు మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సబ్బవరం ప్రతిభ విద్యాలయంలో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలను వారు ఆకస్మిక తణిఖీ చేసారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్ధులకు బెంచీలు, మంచినీటి సదుపాయం ఇతర సదుపాయాలను వారు పరిశీలించారు. విద్యార్ధులుకు పూర్తి స్థాయిలో తగు వసతులు కల్పించాలని ఆదేశించారు. సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 వ తరగతి పరీక్షలు నిర్వహిస్తుండగా, మధ్యాహ్నాం ఓపెన్ స్కూలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ హైస్కూల్లో 3 నుండి 9 తరగతి వరకూ 600 మంది విద్యార్ధులు వున్నారు. దీనివల్ల వారికి సెలవులు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని కలక్టర్ దృష్టికి తెచ్చినపుడు దీని విషయం ఆలోచిస్తామని అన్నారు. కలక్టర్ వెంట సిఐ రంగనాథం, ఎంపిడివో రమేష్ నాయుడు, తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంఇవో అప్పలరాజులు వున్నారు. కాగా ఈ రోజు పదవ తరగతి తెలుగు పరీక్షకు 1016 మంది విద్యార్ధులు హాజరు కావాల్సి వుండగా 1008 మంది హాజరైనారు. ఇందులో ప్రతిబా విద్యాలయంలో ఇద్దరు, మదర్ పబ్లిక్ స్కూల్లో 5 గురు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావాలమ్మ పాలెంలో 1 పరీక్షకు హాజరవలేదని అధికారులు తెలిపారు.

మునగపాక, ఏప్రిల్ 3 (ప్రభన్యూస్)ః మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదలయ్యాయని, ప్రశాంతంగా జరిగాయని ఎంఈవో

Date: 04/04/2023, Edition: Visakhapatnam, Page: 12
Source : https://epaper.prabhanews.com/

ABN ఆంధ్రజ్యోతి

# గవరవరం ఘటనలో ఏఆర్ కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులకు నివేదిక

**చోడవరం, ఏప్రిల్ 3:** మండలంలోని గవరవరంలో శనివారం సాయంత్రం చోటు చేసుకున్న భూ వివాదంలో పాల్గొన్న విశాఖ నగర ఏఆర్ కానిస్టేబుల్ వంకల వంకల అప్పలనాయుడుపై స్థానిక పోలీసులు నగర పోలీసు ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్టు సమాచారం. గవరవరంలోని భూ వివాదంలో ఏఆర్ కానిస్టేబుల్ ప్రత్యర్థులపై పెప్పర్ స్ప్రే ఉపయోగించడంతో పాటు పలువురిని కత్తితో గాయపరిచిన వైనంపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేసినట్టు తెలిసింది. గవరవరంలో 51 సెంట్ల భూమికి సంబంధించి గవరవరం సర్పంచ్ చప్పగడ్డి మాణిక్యం కుటుంబీకులకు, ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు కుటుంబీకులకు మధ్య వివాదం తలెత్తడం, దీనిపై విచారణకు వచ్చిన తహసీల్దార్ తిరుమలబాబు సమక్షంలోనే ఇరువర్గాలు ఒకరిపై మరొకరు దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో ఏ ఆర్ కానిస్టేబుల్ చురకత్తితో దాడికి పాల్పడడం, పెప్పర్ స్ప్రే ఉపయోగించడం, రెవెన్యూ అధికారులతో దురుసుగా ప్రవర్తించడం వంటి అంశాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ విషయాన్ని పోలీస్ ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్టు తెలుస్తుంది. కాగా గవరవరం భూ వివాదానికి సంబంధించి ఏఆర్ కానిస్టేబుల్ పాత్రపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్టు స్థానిక సీఐ బీ.శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు.

Date: 04/04/2023, Edition: ANAKAPALLI
(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# ఆస్తి వివాదం పై ఎస్పీకి ఫిర్యాదు

**తుమ్మపాల, మార్చి ఏప్రిల్ 3 :** ఆస్తి వివాదాన్ని పరిష్కరించి, తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఇటీవల కరోనాతో మృతి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు కొడుకు సుశాంత్ విలేకర్లతో మాట్లాడుతూ, తన తండ్రి కరోనాతో మృతి చెందడంతో వివాదాల్లో ఉన్న తమ ఆస్తుల సమస్యలను పరిష్కరిస్తానని, తాను హైకోర్టు న్యాయవాదినని చెప్పి దొమ్మేటి రవితేజ తమ కుటుంబానికి హామీ ఇచ్చి గొలగాం పంచాయతీ పరిధిలో ఉన్న మూడెకరాల 75 సెంట్ల భూమిని తన తండ్రి దొమ్మేటి వెంకటరావు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం తిరిగి భూమిని అప్పగించడం కోసం రూ.90 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, రూ. 25 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మిగిలిన సొమ్ము ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. తక్షణమే అధికారులు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

# పరీక్షలకు సహకరించండి



నక్కపల్లి, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

మండలంలోని జరుగుతున్న పదో తరగతి పరీక్షలు ఉన్న కేంద్రాల సమీపంలో వ్యాపార సంస్థలను మూసివేయాలని అందుకు సహకరించాలని ఎస్సై జి.శిరీష కోరారు. మండలంలో జరుగుతున్న ఐదు కేంద్రాల్లో ఎంఈఓ డివిడి ప్రసాద్‌తో పాటు పరిశీలించి 144 సెక్షన్ అమల్లో ఉందని వారికి తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



నక్కపల్లి, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త)

పదవతరగతి పరీక్షలు మండలంలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఎనిమిదిన్నర నుండి పరీక్షాకేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలలో పద కొండు వందల పదిహేడు మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన దార్ల పూడి, ధర్మవరం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు అవసరమైన మౌలికవసతుల కల్పన చేపట్టగా, ప్రభుత్వ నిబంధనల మేరకు కట్టుదిట్టమైన చర్యల మధ్య పది పరీక్షలు ప్రారంభమయ్యాయి.

Date: 04/04/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 12
Source : https://epaper.vaartha.com/

సాక్షి

# వాహనచోదకులపై కేసుల నమోదు

రావికమతం: ఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది సోమవారం రావికమతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ -చలానా బకాయిలు, హెల్మెట్ లేని వారిని, మద్యం సేవించి బండి నడిపే వారిని తనిఖీ చేశారు. 20 మందిపై కేసులు నమోదు చేశారు. 20 వేలకుపైగా ఈ- చలానా బకాయిదారులు తక్షణం చెల్లించాలని హెచ్చరించారు.



కేసులు నమోదు చేస్తున్న ఎస్ఐ ఉమా మహేశ్వరరావు

ఈనాడు
epaper.eenadu.net

# ప్రజా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు: అయ్యన్న

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చిందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. లింగంపేట, గింజర్తి గ్రామాల్లో సోమవారం రాత్రి 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఆయనకు హారతులిచ్చి స్వాగతం పలికారు. 'నాలుగేళ్లుగా రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది. ఇదేమని ప్రశ్నించిన ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. కూరగాయల నుంచి వంట నూనె, గ్యాస్ ధరలు పెరిగిపోయాయి. ఇవన్నీ పట్టించుకోని ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో బటన్ నొక్కి పాలన సాగిస్తోందన్నారు. సుస్థిర పాలన, సామాజిక అభివృద్ధి కావాలంటే తెదేపాకు మద్దతుగా నిలవాలని కోరారు. నాయకులు వేణుగోపాల్, అప్పలనాయుడు, జెమీలు, సాంబమూర్తి, గోపాలకృష్ణ, సత్యనారాయణ, పి.అప్పలనాయుడు, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గైరంపేటలో అయ్యన్నకు బొట్టు పెడుతున్న మహిళ

# కొమిరలోనే గ్రామసభ నిర్వహించండి

రావికమతం, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఉర్లోవ కొండపై గ్రానైట్ తవ్వకాలకు పర్యావరణ అనుమతులపై కొమిరలోనే గ్రామసభను నిర్వహించాలని, వేరేచోట సభ నిర్వహిస్తే బహిష్కరిస్తామని గిరిజన రైతులు స్పష్టం చేశారు. సోమవారం గ్రామ సచివాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గిరిజన రైతులు ఆందోళన చేపట్టారు. సర్వే నెంబరు 1-12,1-14, 1-23 పరిధిలో 116 ఎకరాల్లో గ్రానైట్ క్వారీకి మాడుగుల రెవెన్యూ అధికారులు ఎన్‌ఓసీని జారీ చేశారు. ఈ క్వారీ వల్ల భూములు కోల్పోతున్నది, ఎక్కువగా నష్టపోయేది కొమిరలోని గిరిజనులు, రైతులేనని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు చెప్పారు. స్థానికంగా సభ పెట్టకుండా వి.జె.పురంలో గ్రామ సభను ఏర్పాటు చేయడం తగదన్నారు. రాజిబాబు, బూరిగి నూకరత్నం, లక్ష్మి పాల్గొన్నారు. వీజే పురం గ్రామంలో గ్రామ సభ పెట్టడం అన్యాయమని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు, భవాని పాల్గొన్నారు.



సచివాలయం వద్ద రైతుల ఆందోళన

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH
( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

# మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజీనామా

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొలుసు నర్సింహమూర్తి (వైకాపా) తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం సాయంత్రం పలువురు కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. కమిషనర్ కనకరావును కలిసి రాజీనామా లేఖ అందజేశారు. కుటుంబ బాధ్యతలు, పిల్లల బాగోగులు దృష్టిలో ఉంచుకుని వైస్ ఛైర్మన్‌గా వ్యవహరించడం కష్టమని భావించి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. 'ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, మున్సిపల్ అధికారుల సహకారంతో నా వంతు అభివృద్ధి పనులు చేపట్టా. అందరికీ కృతజ్ఞతలు' అని లేఖలో పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ 'రాజీనామా విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతా. తదుపరి ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారం జరుగుతుంద'న్నారు. అనంతరం నర్సింహమూర్తి మాట్లాడుతూ.. వైస్‌ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి గత నెల 18వ తేదీతో రెండేళ్లు పూర్తయిందన్నారు. ప్రమాణ స్వీకారం రోజునే రెండేళ్ల తర్వాత కొత్తవారు బాధ్యతలు చేపడతారని ఎమ్మెల్యే ప్రకటించారు. కౌన్సిల్ సమావేశం కారణంగా గత నెల 18న రాజీనామా చేయలేకపోయానని చెప్పారు. వైకాపాకు చెందిన కౌన్సిలర్లు బోడపాటి సుబ్బలక్ష్మి, తమరాన అప్పలనాయుడు, మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచనేని జగదీశ్వరి, బయ్యపురెడ్డి చినబాబు, వైకాపా పట్టణ అధ్యక్షుడు యాకా శివ ఉన్నారు. అంతకు ముందు వీరంతా ఎమ్మెల్యే గణేష్‌ను కలిశారు.



కమిషనర్ కనకారావుకు రాజీనామా లేఖ అందజేస్తున్న వైస్ ఛైర్మన్ గొలుసు నర్సింహమూర్తి

**ఆదిలక్ష్మి నిర్ణయంపై ఉత్కంఠ:** రెండేళ్ల కిందట పాలకవర్గం ప్రమాణస్వీకారం రోజున ప్రస్తుత ఛైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, వైస్‌ఛైర్మన్ నర్సింహమూర్తి రెండేళ్లు అధికారంలో ఉంటారని, గడువు ముగిసిన వెంటనే ఛైర్‌పర్సన్‌గా బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌ఛైర్మన్‌గా కోనేటి రామకృష్ణ వ్యవహరిస్తారని ఎమ్మెల్యే గణేష్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వైస్‌ఛైర్మన్ నర్సింహమూర్తి సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా లేఖ ఇచ్చారు. ఛైర్‌పర్సన్ ఆదిలక్ష్మి పదవిలో ఉంటారా, తప్పుకొంటారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈనెల 5న విశాఖ వస్తున్న తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి పర్యటనను విజయవంతం చేయాలని చోడవరం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు పిలుపునిచ్చారు. సోమవారం రోలుగుంటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు చంద్రమౌళి, సుర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

## ఇసుక తవ్వకాలపై ఫిర్యాదు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: బోయిలకింతాడకు ఆనుకుని ఉన్న శారదానదిలో ఇసుక తవ్వకాలను నిలుపుదల చెయ్యాలంటూ ఆ గ్రామానికి చెందిన రైతులు కొమార బాబూరావు, కొప్పాక వెంకటరమణ, కడిమి నాగేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు తహసీల్దారుతో పాటు పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతాయన్నారు. తక్షణం అధికారులు స్పందించాలని కోరారు.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఆంధ్రప్రభ

# రూ. 16 లక్షల పింఛను సొమ్ము అపహరణ

- పల్సర్ బైక్‌పై వెంబడించి నగదు వున్న బ్యాగ్‌ను లాక్కొని పరారైన ఇద్దరు వ్యక్తులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి

మాకవరపాలెం, ఏప్రిల్ 3 (ప్రభ న్యూస్) : మండలంలో శెట్టిపాలెం సచివాలయానికి సంబంధించిన పింఛన్లసొమ్ము 16లక్షల 15వేల750 రూపాయలు అపహరణకు గురికావడంతో పంచాయితీ జెడ్.గంగవరం పంచాయితీ కార్యదర్శి నవ్యశ్రీ పోలీసులకు ఫిర్యాదుచేసారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శెట్టిపాలెం సచివాలయ పరిధిలోగల జెడ్ .గంగవరం, భీమబోయినపాలెం, శెట్టిపాలెం పంచాయితీలకు సంబంధించిన పింఛన్లసొమ్ము 16,15,750 రూపాయల నగదును సోమవారం సాయంత్రం బ్యాంకునుండి విత్‌డ్రా చేసి బ్యాగ్‌లో తీసుకుని శెట్టిపాలెం సచివాలయ ఇన్‌చార్జ్ వెల్ఫేర్ అసిస్టెంట్. నవ్యశ్రీ స్కూటీపై సచివాలయానికి బయలుదేరారు. సుమారు 5.30 నిమిషాల సమయంలో దుంగలవానిపాలెం జంక్షన్ దగ్గరలో వెనుకనుండి పల్సర్‌బైక్‌పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బలవంతంగా డబ్బులు ఉన్న బ్యాగ్ లాక్కొని బైక్‌పై పరారయ్యారు.వీరు వచ్చిన పల్సర్‌బైక్‌కు నెంబర్ ప్లేట్ లేదని,బ్యాగ్ లాక్కొన్నప్పుడు స్కూటీపైనుండి కింద పడిపోయినట్లు ఇన్‌చార్జ్ వెల్ఫేర్ అసిస్టెంట్ నవ్యశ్రీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. నలుపురంగు పల్సర్ బైక్‌పై ఒకరు హెల్మెట్ ధరించి ఉండగా, మరోకవ్యక్తి



మాస్క్ ధరించి ఉన్నారని ఆమె తెలిపారు. కిందపడిన నేను అరవడంతో సమీపంలో ఉన్న శెట్టిపాలెంకు చెందిన వ్యక్తి స్కూటీతో కొంతదూరం వెంబడించినా వారు దొరకకుండా పరారైనట్లు ఆమె తెలిపారు. ఈసంఘటన జరిగిన వెంటనే ఎంపిడిఒ,బి,అరుణశ్రీ, ఇఒపిఆర్డీ సీతామహాలక్ష్మిలకు విషయాన్ని తెలియజేసారు అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసారు. పింఛన్లసొమ్ము అపహరణకు గురైందని తెలియడంతో వెంటనే ఎంపిడిఒ, అరుణ శ్రీ ఉన్నతాధికారులకు సమాచారాన్నిఅందజేసారు.నగదు అపహరించిన దొంగలను పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసారు.

Date: 04/04/2023, Edition: Visakhapatnam, Page: 2
Source : https://epaper.prabhanews.com/

ఈనాడు
epaper.eenadu.net

# అచ్యుతాపురంలో రూ.200 కోట్ల భూమి కబ్జా

- మాజీ మంత్రి బాలినేని వియ్యంకుడి హస్తం
- జనసేన కార్పొరేటరు మూర్తియాదవ్ ఫిర్యాదు

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం చౌడపల్లి లేఅవుట్‌లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి వేసిన లేఅవుట్‌లో రూ.200 కోట్ల విలువైన అటవీ, రెవెన్యూ, రాజకీయ బాధితులకు కేటాయించిన 20 ఎకరాల భూములను కలిపేసుకున్నారని విశాఖ జనసేన కార్పొరేటరు పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం విశాఖ కలెక్టరేట్‌లో కలెక్టర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎ.మల్లికార్జునను కలిసి ఫిర్యాదు చేశారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో ఉన్న ఈ లేఅవుట్‌కు అనుమతులు రద్దు చేసి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మూర్తియాదవ్ విలేకర్లతో మాట్లాడారు. 'మాజీ మంత్రి, వైకాపా నేత బాలినేని శ్రీనివాసరెడ్డి అండతో ఆయన వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి అచ్యుతాపురం మండలం చౌడపల్లి లేఅవుట్‌లో కబ్జాలకు తెరలేపారు. రాజకీయ బాధితుల (పొలిటికల్ సఫరర్స్) కోటా కింద కునుకు వెంకటరత్నమ్మ, గోపాలం రాజ్యలక్ష్మి కుటుంబీకులకు కేటాయించిన 8 ఎకరాల భూములను అధికారుల అండతో 22ఎ జాబితా నుంచి తప్పించి లేఅవుట్‌లో కలిపేసుకున్నారు. డీటీసీపీ నుంచి 2009లో లేఅవుట్‌కు అనుమతులు పొందారు. దాన్ని ఆనుకొని సర్వే నంబర్లు 220, 222, 224లో ఉన్న పది ఎకరాలకు పైగా అటవీ భూములను ఆక్రమించి ప్రహరీ నిర్మించారు. అటవీ శాఖ భూములు పక్కనే ఉన్నందున ఏడు మీటర్ల మేర బఫర్ జోన్‌గా వదలాలి. అలా వదలకపోగా 8 మీటర్ల మేర అటవీ భూములను ఆక్రమించి, గోడ కట్టారు. ఈ తతంగం జరుగుతున్నప్పుడు బాలినేని అటవీ, పర్యావరణశాఖల మంత్రిగా ఉన్నారు.

### ఫోర్జరీ డాక్యుమెంట్లతో మార్పులు

సర్వే నంబర్లు 218, 225, 226, 227లోని ఐదు ఎకరాలకు పైగా ఉన్న పోరంబోకు, చెరువులను ఆక్రమించి 100 అడుగుల పొడవునా 60 అడుగుల రోడ్డు వేశారు. మరో 40 అడుగుల వెడల్పుతో చెరువు గట్టు నిర్మించారు. ఈ లేఅవుట్‌కు సమీపంలో ప్రైవేటు భూములు లేనప్పటికీ గ్రామస్థులు రహదారి కావాలంటున్నారని ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి 120 అడుగుల సర్కిల్‌ను ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేశారు. రాజకీయ బాధితులకు సర్వే నంబర్ 174/5, 174/6లో కేటాయించిన భూములు 22ఎ జాబితాలో ఉన్నాయి. వాటిని కారు చౌకగా కొనుగోలు చేసి 22ఎ జాబితా నుంచి తప్పించారు. గతంలో అచ్యుతాపురం తహసీల్దార్‌గా ఉన్న పెద్దిరాజు 22ఎ నుంచి ఆయా భూములు తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. నాటి ఆర్డీవోకు పదవులు ఎరవేసి రికార్డులను అనుకూలంగా మార్పించుకున్నారు. 2009లో లేఅవుట్‌కు అనుమతి పొందగా, ఇప్పటికీ మౌలిక వసతులు కల్పించలేదు. వసతులు కల్పించని లేఅవుట్లను రెండు నెలల్లో రద్దు చేయాలి. 14 ఏళ్లు అవుతున్నా దీనిపై అధికారులు చర్యలు తీసుకోలేదు. మొత్తం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందా(సిట్)న్ని ఏర్పాటుచేసి విచారణ జరిపించాలి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అధికారులు స్పందించకుంటే జనసేన తరఫున న్యాయపోరాటం చేస్తామ'ని మూర్తియాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ కాపీని ఆయన ప్రదర్శించారు.



విశాఖ కలెక్టర్ మల్లికార్జునకు లేఅవుట్ మ్యాపును చూపిస్తున్న కార్పొరేటరు మూర్తియాదవ్

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

సాక్షి

# ఇద్దరు నాయకులపై టీడీపీ వేటు

- రాజబాబు, నారాయణరావు సస్పెన్షన్
- అనితను వ్యతిరేకించడమే కారణమని ప్రచారం

నక్కపల్లి/పాయకరావుపేట: పాయకరావుపేటకు చెందిన టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు గొర్లె రాజబాబు, పట్టణశాఖ మాజీ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఇద్దరు టీడీపీ నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున సస్పెండ్ చేసినట్టు ఆయన జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అనిత, మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొద్ది కాలం నుంచి ఎడముఖం పెడముఖంగా ఉంటున్నారు. గంటా శ్రీనివాసరావు ఆదివారం నక్కపల్లి మండలం వేంపాడులో టీడీపీ నాయకుడు కల్లేపల్లి బాబ్జిరాజు ఇంటికి వచ్చారు. ఈ కార్యక్రమానికి అనితకు ఆహ్వానం లేదు. గంటాను ఎవరూ కలవడానికి వీల్లేదని అనిత వర్గం హుకుం జారీ చేసినట్టు సమాచారం.ఈ నేపథ్యంలో రాజబాబు, నారాయణరావు గంటాను కలిసారు. అలాగే ఈ నాయకులు ఇటీవల పాయకరావుపేటలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఫొటో వేయకపోవడం, గంటా శ్రీనివాసరావు ఫొటో వేయడం వంటి కారణాల వల్ల ఇద్దరినీ సస్పెండ్ చేసినట్టు తెలుస్తోంది. గత ఎన్నికల్లో అనితకు పాయకరావుపేట టికెట్ రాకుండా ఆమె అవినీతిని బహిరంగంగా విమర్శిస్తూ ఈ ఇద్దరూ ధర్నాలు, ర్యాలీలు చేశారు. దీంతో చంద్రబాబు పాయకరావుపేట టికెట్ అనితకు ఇవ్వలేదు. అప్పటి నుంచి అనిత వీరిపై గుర్రుగా ఉందని సమాచారం.



సస్పెన్షన్‌కు గురయిన రాజబాబు, నారాయణరావు

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# అభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటు

అనకాపల్లిటౌన్: నియోజకవర్గంలో ప్రజలందరి సహకారంతో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సుపరిపాలన సాగిస్తుంటే కొంత మంది టీడీపీ నేతలు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అన్నారు. అనకాపల్లి కేంద్రంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తుంటే గత ప్రభుత్వ పాలకులు అడ్డుకోవడంతో మాకవరపాలెం మండలం బోయినపాలేనికి తరలించారని గుర్తుచేశారు. స్థానిక రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీ20 పారిశ్రామిక సదస్సు విజయవంతం కావడంతో ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీ నేతలకు చెమటలు పడుతున్నాయన్నారు. పట్టణ పరిధిలో సుమారుగా 1,500 గృహాలు 22ఏలో గత పాలకులు చూపించి ఆయా ప్రాంతాల ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరించిందని చెప్పారు. పట్టణ సచివాలయాల కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ మాట్లాడుతూ టీడీపీ నేతలు పీలా గోవింద సత్యనారాయణ, బుద్ధ నాగజగదీష్‌లు ప్రభుత్వంపై బురద జల్లడమే తప్ప.. ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. జీ20 సదస్సులో రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లకే దక్కిందన్నారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ టీడీపీ పాలనలో మూతపడిన తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో సీఎం జగన్ ఫుడ్‌ప్రాసెసింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేస్తున్నారన్నారు. మండలంలోని కోడూరులో 120 ఎకరాల్లో ఏపీఐసీసీ ఏర్పాటు చేసి వివిధ కంపెనీల స్థాపనకు కృషి చేస్తూ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మందపాటి జానకీరామరాజు

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# లాయర్ మోసంపై ఫిర్యాదు

అనకాపల్లి టౌన్: మీ ఆస్తులు కాపాడతానంటూ... మీ పేరిట ఆస్తులుంటే ప్రాణహాని... అంటూ ఓ మహిళను మోసం చేసిన లాయర్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక బారువారి వీధికి చెందిన చిన్న పిల్లల వైద్యుడు మదాబత్తుల ఉమామహేశ్వరరావు 2020లో కోవిడ్‌తో మృతి చెందాడు. అతడి భార్య నాగరత్నం ఒంటరిగా ఉంటోంది. పెద్ద కుమారుడు వీరప్రణీత్ ఉద్యోగరీత్యా, చిన్న కుమారుడు సాయి శ్రీశశాంక్ వైద్య విద్య కోసం విశాఖలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను దొమ్మేటి రవితేజ అడ్వకేట్‌గా పరిచయం చేసుకున్నాడు. 'మీ ఆస్తులు కాపాడే బాధ్యత నాది. మీ పేరున పెద్దమొత్తంలో ఆస్తులుంటే ప్రాణహాని ఉంటుంది.' అని చెప్పి ఆమె ఆస్తులన్నీ తన పేరుపై రాయించుకున్నాడు. దాంతో మోసపోయినట్లు గుర్తించి, అతని సహచర అడ్వకేట్లు నాగార్జున, మురళిల వల్ల ప్రాణి ఉందని ఎస్పీ గౌతమి సాలికి సోమవారం బాధితురాలు ఫిర్యాదు చేసింది.



మాట్లాడుతున్న నాగరత్నం

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఆర్‌సీఎల్ కంపెనీ వద్ద ప్రమాదం

- పూడిమడక వాసి మృతి
- పొక్లెయిన్ ఢీకొనడంతో మృతి చెందాడని ప్రచారం
- నడుము దిగువ భాగాలు కాలిపోవడంపై అనుమానాలు
- ఆర్‌సీఎల్ వద్ద బంధువులు, గ్రామస్తుల ఆందోళన



ఆర్‌సీఎల్ కంపెనీ వద్ద ఆందోళన చేస్తున్న మృతుని బంధువులు, పూడిమడక వాసులు



మృతి చెందిన పెంటయ్య

**అచ్యుతాపురం(అనకాపల్లి):** అచ్యుతాపురం సెజ్‌లో కొద్దిపాటి ఉద్రిక్తత చోటు చేసుకుంది. సెజ్‌లోని ఆర్‌సీఎల్ కంపెనీలో పనిచేస్తున్న కొవిరి పెంటయ్య(37) మృతి చెందడంతో ఆయన బంధువులు, పూడిమడక వాసులు ఆర్‌సీఎల్ కంపెనీ వద్ద ఆందోళన చేపట్టారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఒక వైపు ఆందోళన జరుగుతుండగా, పోలీసులు యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నారు. వివరాలివి... అచ్యుతాపురం మండలంలోని పూడిమడకకు చెందిన కొవిరి పెంటయ్య(37) ఆర్‌సీఎల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈయన్ని పొక్లెయిన్ ఢీకొనడంతో మృతి చెందాడని ముందుగా ప్రచారం జరిగింది. మృతి చెందిన పెంటయ్య కుటుంబానికి న్యాయం చేయాలని పూడిమడక ఎంపీటీసీ వాసుపల్లి శ్రీనివాస్ పద్మవతి, సూరాడ ధనరాజ్ తదితరులు కంపెనీ ముందు ఆందోళన ప్రారంభించారు. వీరిని శాంతింపజేసేందుకు పోలీసులు చర్చలు జరిపారు. మృతుని కుటుంబానికి రెండు కోట్ల రూపాయిల పరిహారం, మృతుని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని సాయంత్రం వరకూ బైఠాయించారు.

**అనుమానాస్పదంగా మృతి...**

పెంటయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పొక్లెయిన్ ఢీకొనడం వల్ల పెంటయ్య మృతి చెందలేదని, ఖచ్చితంగా బాయిలర్ వంటి వేడి పరిసరాల్లో కాలిపోవడం వల్లే మృతి చెందాడానికి నిరసనకారులు ఆరోపించారు. దీనిపై యాజమాన్యం స్పష్టత ఇవ్వలేదు. పరిశ్రమ వద్ద పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మృతుని నడుము దిగువ భాగం చూస్తే కాలిపోయినట్టుగా కనిపించడంతో పెంటయ్యకు జరిగిన ప్రమాదంపై యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయాల్సి ఉంది. మృతుని కుటుంబానికి న్యాయబద్ధమైన పరిహారం ఇచ్చే వరకూ నిరసన ఆపేది లేదని మృతుని కుటుంబీకులు పేర్కొన్నారు.

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 7
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# అచ్యుతాపురం సెజ్‌లో కార్మికుడి మృతి



ఆందోళనకారులతో మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు, పోలీసులు (అంతర చిత్రం) పెంటయ్య

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని రెయిన్ సీ కార్బన్ లిమిటెడ్ (ఆర్‌సీఎల్) కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడి మృతి స్థానికంగా ఉద్రిక్తత సృష్టించింది. ఈ కర్మాగారంలోని గుత్తేదారు ఆధీనంలో అచ్యుతాపురం మండలం పూడిమడకకు కొవిరి పెంటయ్య (45) పని చేస్తున్నారు. సోమవారం ఉదయం విధులకు వెళ్లిన ఆయన అంతుచిక్కని రీతిలో మృతిచెందాడు. కంపెనీ బయట పొక్లెయిన్ ఢీకొనడంతో చనిపోయాడని సంస్థ ప్రతినిధులు చెబుతుండగా... కంపెనీలో ప్రమాదం జరిగి సగం కాలిపోయి మృతి చెందాడని బంధువులు ఆందోళనకు దిగారు. పూడిమడకకు చెందిన 200 మంది మత్స్యకారులు ప్రధాన గేటును దాటుకొని వెళ్లి రోడ్డుపై బైఠాయించి కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నమళ్ల కొండబాబు, మేరుగు మహేష్, వైకాపా నాయకులు ఉమ్మిడి అప్పారావు, జగన్, వాసుపల్లి శ్రీను ఆందోళనకు మద్దతు ప్రకటించి నినాదాలు చేశారు. కార్మికుడు ఏ విధంగా చనిపోయాడో వెల్లడించకుండా కంపెనీ యాజమాన్యం రహస్యంగా ఉంచిందని మండిపడ్డారు. ఉదయం 10 గంటలకు పెంటయ్య మృతి చెందితే కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం కంపెనీ ఆవరణలో జరిగితే, బయట పొక్లెయిన్ ఢీకొందంటూ తప్పుడు సమాచారం అందించారని ఆరోపించారు. పెంటయ్య మృతికి కంపెనీ యాజమాన్యమే బాధ్యత వహించాలని నినాదాలు చేశారు. మృతుని కుటుంబానికి రూ. కోటి పరిహారంతోపాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగం, దహన ఖర్చుల కింద రూ. 2 లక్షలు అందివ్వాలని డిమాండ్ చేశారు. పెంటయ్య ఏవిధంగా మృతి చెందాడో పోలీసులు సైతం తేల్చలేక పోయారు. కంపెనీ బయట ప్రమాదం జరిగిందని చెబుతున్న స్థలంలో ఎలాంటి రక్తం ఆనవాళ్లూ లభించలేదు. మత్స్యకారులు అధిక సంఖ్యలో ఆందోళనకు దిగడంతో కంపెనీ వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన ఉద్యోగులు, కార్మికులను మత్స్యకారులు అడ్డుకున్నారు. పోలీసులు సర్దిచెప్పడంతో వారిని మరో గేటు నుంచి విడిచిపెట్టారు. ప్రస్తుతం కంపెనీ వద్ద సీఐ మురళీరావు, ఎస్సై సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు కొనసాగిస్తున్నారు. కంపెనీ లోపల ఎలాంటి ప్రమాదం జరగలేదని సంస్థ ప్రతినిధి సి.ఎం. నాయుడు తెలిపారు. గుత్తేదారుతో మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తామన్నారు.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# రూ.16.15 లక్షల పింఛన్ల సొమ్ము చోరీ

## పంచాయతీ కార్యదర్శిని బెదిరించి ఎత్తుకుపోయిన వైనం



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నవ్యశ్రీ

**మాకవరపాలెం:** పింఛన్ల పంపిణీ చేసేందుకు తీసుకెళ్తున్న రూ.16.15 లక్షలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. దుంగలవానిపాలెం జంక్షన్ సమీపంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని జడ్.గంగవరం పంచాయతీ కార్యదర్శి నవ్యశ్రీ శెట్టిపాలెం సచివాలయ ఇన్‌చార్జి వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల పంపిణీ చేయాల్సిన పింఛన్ల నగదును సాయంత్రం మాకవరపాలెంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసి ద్విచక్ర వాహనంపై శెట్టిపాలెం బయలుదేరారు. ఈ క్రమంలో దుంగలవానిపాలెం జంక్షన్ సమీపంలోకి వెళ్లేసరికి పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను బెదిరించారు. బైక్‌పై నుంచి ఆమెను పక్కకు నెట్టేసి రూ.16.15 లక్షలు ఎత్తుకుపోయినట్టు సచివాలయ సిబ్బందితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తి హెల్మెట్, మరొక వ్యక్తి ముఖానికి ముసుగు వేసుకుని ఉన్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు క్రైం బ్రాంచ్ ఎస్ఐ రమేష్ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# లారీ ఢీకొని యువకుడి మృతి



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ రామకృష్ణారావు

**మాకవరపాలెం:** లారీ ఢీకొట్టడంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న యువకుడు మృతి చెందాడు. కశింకోట మండలం తాళ్లపాలెంకు చెందిన మేరపురెడ్డి సన్యాసిరావు(37) సోమవారం మాకవరపాలెం వైపు మోటారు సైకిల్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో వెంకన్నపాలెం గ్రామ సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్‌ఐ రామకృష్ణారావు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు.

సాక్షి

# తప్పిన పెను ప్రమాదం

- ముందు వెళ్తున్న టూరిస్ట్ బస్సును ఢీకొన్న మరో బస్సు
- చిలకలూరిపేట నుంచి విశాఖ వైపు వస్తున్న బస్సుకు ప్రమాదం
- ప్రయాణికులు సురక్షితం



ముందు బస్సును ఢీకొన్న బస్సు



స్వల్పంగా దెబ్బతిన్న ముందు బస్సు

**అనకాపల్లి టౌన్:** స్థానిక జాతీయ రహదారి ఉమ్మలాడ కూడలి వద్ద సోమవారం పెను ప్రమాదం తప్పింది. స్థానికులు, ప్రయాణికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. చిలకలూరిపేటలో ఆదివారం రాత్రి 10 గంటలకు బయల్దేరిన రెండు ప్రైవేటు బస్సులు విశాఖ మీదుగా అరకు, బొర్రా, చాపరాయి తదితర పర్యాటక కేంద్రాలను సందర్శించేందుకు వెళ్తున్నట్లు ప్రయాణికులు తెలిపారు. అనకాపల్లి – విశాఖ జాతీయ రహదారిలో ముందు వెళ్తున్న లారీ నిలిచిపోవడంతో అదే రహదారిలో వెనుక వస్తున్న బస్సు డ్రైవర్ గమనించి బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న మరో బస్సు ఢీకొంది. ఈ ఘటనలో రెండు బస్సులు స్వల్పంగా దెబ్బతినప్పటికీ వాటిలో ప్రయాణిస్తున్న 95 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మరో రెండు ప్రైవేటు బస్సుల్లో పర్యాటక కేంద్రాలకు ప్రయాణికులు బయల్దేరి వెళ్లారు.

epaper.eenadu.net

## కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నూక అప్పారావు మాట్లాడుతూ 100కు పైగా ప్రభుత్వ శాఖలు ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు మాత్రం పదుల సంఖ్యకే పరిమితం చేస్తున్నారన్నారు. అనంతరం డీఆర్వో వెంకటరమణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపేటి బాస్కరరావు, వెలగ బుద్ధ ధనలక్ష్మి, ఆడారి అన్నపూర్ణ, బొండా లక్ష్మి పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దివ్యాంగులు

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

## ఘనంగా చోడమాంబిక వారి సారె ఊరేగింపు

● నేడు అమ్మవారి జాతర

**అచ్యుతాపురం(అనకాపల్లి):** అచ్యుతాపురం మండలంలోని చోడమాంబిక అమ్మవారి సారె ఊరేగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ నెల 4న అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సారె ఊరేగింపులో సర్పంచ్ గండిబోయిన వెంకట్ భాను, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వడిశెల శ్రీనివారావు, కాకి నూకరాజు, కాకి శంకర్‌రావు, పితాని చిరంజీవి, కాకి సోమునాయుడు, కాకి అవతారం, కాకి అప్పలరాజు, వడిశెల సన్యాసినాయుడు, గంజి వెంకట సత్యనారాయణ, కాకి రమణ, నీలం రమణ తదితరులు పాల్గొన్నారు.



చోడమాంబిక అమ్మవారి సారె ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

Date: 04/04/2023, Edition: Anakapalle(Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

v

సాక్షి

# తొలి రోజు ప్రశాంతం

- పదో తరగతి పరీక్షలకు 99.36 శాతం హాజరు
- కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



జెడ్.కొత్తపట్నంలో పరీక్షకు వచ్చిన దివ్యాంగ విద్యార్థి

అనకాపల్లి టౌన్: జిల్లాలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 111 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 22,293 మంది రెగ్యులర్ విద్యార్థులు నమోదు చేసుకోగా, వీరిలో 22,182 మంది హాజరయ్యారు. 111 మంది గైర్హాజరయ్యారు. 241 మంది ప్రైవేటు విద్యార్థులకుగాను 207 మంది పరీక్షకు హాజరుకాగా 34 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు తెలుగు పరీక్షకు 99.36 శాతం హాజరు నమోదైనట్లు డీఈవో వెంకటలక్ష్మమ్మ వెల్లడించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని విద్యాశాఖాధికారులు ముందుగానే పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకున్నారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా 8.45 గంటల నుంచే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులను గేటు వద్దనే పూర్తి స్థాయిలో తనిఖీ చేసి కేంద్రాల్లోకి పంపించారు. సచివాలయ మహిళా పోలీసులను కేంద్రాల వద్ద విధుల్లో ఉంచారు. బ్యాగులు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించలేదు. ఎటువంటి అవాంతరాలు చోటుచేసుకోకుండా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ విద్యార్థులకు 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 647 మందికి 588 మంది పరీక్ష రాశారు. ఓపెన్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1,655 మంది 1,501 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.



రావికమతం టి.అర్జాపురం వినాయక ఆలయంలో పరీక్షకు వెళ్లే ముందు విద్యార్థుల పూజలు



సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లోని పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఎస్పీ గౌతమి సాలి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్ నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



యలమంచిలిలో పరీక్ష కేంద్రం నుంచి వస్తున్న పదో తరగతి విద్యార్థులు

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 7
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు
- ఎగ్జామ్ ముగిసే వరకు నిరీక్షించిన తల్లిదండ్రులు



సెయింట్ జాన్స్ స్కూల్ వద్ద పిల్లల కోసం చెట్ల కింద నిరీక్షిస్తున్న తల్లిదండ్రులు



డీపీఎన్ హైస్కూల్‌లో మరో విద్యార్థి సాయంతో పరీక్ష రాసిన అగ్గాల భానుతేజ



కశింకోటలో ఉత్సాహంగా తెలుగు పరీక్షకు హాజరైన టెన్త్ విద్యార్థులు



కశింకోట డీపీఎన్ హైస్కూల్ వద్ద అదనపు ఎస్ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బందోబస్తు



జీవీఎంసీ పట్టణ బాలికోన్నత హైస్కూల్ వద్ద పరీక్ష రాసేందుకు హాజరైన విద్యార్థులు



గవరపాలెంలో పరీక్ష రాసి బయటకొస్తున్న పదో తరగతి విద్యార్థులు

**కశింకోట:** పదో తరగతి ఫైనల్ పరీక్షలు సోమవారం ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని ఏడు కేంద్రాల్లో 1,190 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా.. 9 మంది గైర్హాజరయ్యారు. గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉత్సాహంగా చేరుకున్నారు. హాల్ టికెట్ల నంబర్ల ప్రకారం తమకు కేటాయించిన గదులను గుర్తించి ప్రవేశించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరిగింది. ఈ సమయంలో పరీక్షా కేంద్రాల్లోకి ఇతరులను, సిబ్బంది, అధికారుల సహా ఎవరి సెల్‌ఫోన్లను అనుమతించ లేదు. కశింకోటలోని డీపీఎన్ జిల్లా పరిషత్ హైస్కూల్, బాలికల హైస్కూల్, సెయింట్ జాన్స్ హైస్కూలు, తాళ్లపాలెంలోని జెడ్పీ హైస్కూల్, బాలికల గురుకుల పాఠశాల, నరసింగబిల్లి, కన్నూరుపాలెం హైస్కూళ్లలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

### సహాయకులతో పరీక్ష రాసిన ఆరుగురు దివ్యాంగులు

ప్రత్యేక అవసరాలు గల ఆరుగురు విద్యార్థులు నిబంధనల మేరకు కేటాయించిన 9వ తరగతి విద్యార్థుల సహకారంతో పరీక్షలు రాశారు. వీరికి పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేకంగా గదులను కేటాయించారు. కశింకోటకు చెందిన గొన్నాబత్తుల పవన్, కాము మణికంఠ, ఉరికిటి జగదీష్, బయ్యవరానికి చెందిన వండా అవర్ష సెయింట్ జాన్స్ స్కూల్‌లో.. బయ్యవరానికి చెందిన అగ్గాల భానుతేజ కశింకోట డీపీఎన్ హైస్కూల్‌లో.. తాళ్లపాలెంకు చెందిన దిబ్బాడి పవన్ అక్కడి బాలికల గురుకుల పాఠశాలలోను పరీక్షలు రాశారు. విద్యార్థులను తీసుకొచ్చిన తల్లిదండ్రులు పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద బయట చెట్ల కింద, ఇతర ప్రాంతాల్లో నిరీక్షించారు. ఎంఈవో కె.చిట్టిబాబు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. వాటి వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ విజయభాస్కర్ కశింకోటలోని కేంద్రాలను పరిశీలించారు. పోలీసు బందోబస్తు, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అదనపు ఎస్ఐ జి.నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### 1,900 మంది హాజరు

**అనకాపల్లిటౌన్:** పట్టణ, మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మొత్తం 13 పరీక్ష కేంద్రాల్లో 1,900 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఓపెన్ టెన్త్ విద్యార్థులకు గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. 209 మందికి గాను 198 మంది పరీక్షకు హాజరు కాగా.. 11 మంది గైర్హాజరయ్యారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు మండలంలో కొత్తూరు ఏఎంఏ హైస్కూల్, గవరపాలెం బాలుర హైస్కూల్లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 430 మంది అభ్యర్థులకు 407 మంది పరీక్షకు హాజరు కాగా 23 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల పరీక్ష నిర్వహించగా ఓపెన్ టెన్త్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరిగింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ దాడి మోహనరావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి మాస్‌కాపీయింగ్ జరగకుండా నిఘానేత్రంలో పరీక్షలు జరిగాయి.

Date: 04/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

తొలి రోజు 58 మంది విద్యార్థుల గైర్హాజరు



కె.కోటపాడులో పది పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

చోడవరం రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గంటల నిర్దిష్ట సమయానికి ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఎస్ఎస్‌సీ బోర్డు స్పష్టం చేయడంతో ఆలోపే హాజరయ్యారు. చోడవరం మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలకుగాను 1,217 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. తొలిరోజు పరీక్షకు మొత్తమ్మీద ఐదుగురు గైర్హాజరయ్యారు. 1,212 మంది హాజరయ్యారు. చోడవరం పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి 222 మందికిగాను 220 మంది మాత్రమే హాజరు కాగా, ఇద్దరు రాలేదు. సూర్య మహతి స్కూల్ పరీక్ష కేంద్రానికి 193 మందికి గాను 192 మంది హాజరై, ఒక్కరు రాలేదు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల కేంద్రానికి 220 మంది, భాష్యం పాఠశాల పరీక్ష కేంద్రానికి 250 మంది నూరుశాతం హాజరయ్యారు. ...



మాడుగుల: ఒమ్మలి కేంద్రం వద్ద ఎస్ఐ దామోదరనాయుడుతో సిబ్బంది పర్యవేక్షణ

105 మంది హాజరయ్యారని ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. చోడవరం సీఐ బి.శ్రీనివాసరావు తమ సిబ్బందితో ఆరు పరీక్షా కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

రావికమతం: మండల వ్యాప్తంగా ఆయిదు కేంద్రాల్లో 909 మంది విద్యార్థులకుగాను 898 మంది పరీక్షలు

| మండలం | విద్యార్థుల హాజరు | గైర్హాజరు |
|---|---|---|
| చోడవరం | 1,212 | 5 |
| రావికమతం | 898 | 11 |
| రోలుగుంట | | |
| బుచ్చెయ్యపేట | 535 | 5 |
| దేవరాపల్లి | 94 | 2 |
| మాడుగుల | 720 | 7 |
| కె.కోటపాడు | 523 | 5 |
| చీడికాడ | | |
| నర్సీపట్నం | 2,069 | 10 |
| మాకవరపాలెం | 609 | 3 |
| గొలుగొండ | 577 | 2 |
| నాతవరం | 525 | 6 |

రాశారు. 11 మంది గైర్హాజరయ్యారు. రావికమతం గరల్స్ స్కూల్ కేంద్రంలో నల్గురు, మరుపాక మోడల్ స్కూల్‌లో ఇద్దరు, రావికమతం కేంద్రంలో ముగ్గురు, కొత్తకోటలో ఒక్కరు, ...



మాకవరపాలెంలో గదుల వివరాలు చూస్తున్న విద్యార్థులు



నర్సీపట్నం: గురుకుల విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పిస్తున్న ప్రిన్సిపల్ వెంకటరెడ్డి



రావికమతం: కొత్తకోట సెంటర్ వద్ద తమకు కేటాయించిన గదులను చూసుకుంటున్న విద్యార్థులు



చోడవరం రూరల్: తమకు కేటాయించిన పరీక్ష గదుల వెదుకులాటలో విద్యార్థులు



దేవరాపల్లి: తెనుగుపూడి గురుకులం కేంద్రంలో విద్యార్థులు



నాతవరం: పరీక్ష కేంద్రం వద్ద ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎస్ఐ లక్ష్మీనారాయణ



వడ్డాదిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సచివాలయ పోలీసులు

ఈనాడు
epaper.eenadu.net

# 'పది'ంతల ఉత్సాహంతో పరీక్షకు..



పేటలో పరీక్ష సామగ్రి అందిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



అనకాపల్లిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది



రాంబిల్లి మండలంలో ఆటోలో వెళ్తున్న విద్యార్థులు

## విద్యార్థులకు ఆటో సౌకర్యం

## నక్కపల్లి కేంద్రం వద్ద ప్రత్యేక గస్తీ

స్పందనకు సందర్భం



పరీక్షకు వెళ్తున్న విద్యార్థులతో అప్పలరాజు

సాక్షి



సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రం వద్ద క్యూ కట్టిన పదోతరగతి విద్యార్థులు

# 'పది' పరీక్షలు ప్రారంభం

సబ్బవరం: పెందుర్తి నియోజకవర్గం పరిధిలో పదోతరగతి పరీక్షలు తొలిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. సబ్బవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రతిభా విద్యాలయాల్లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆకస్మికంగా పరిశీలించారు. పరీక్షలకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలు, విద్యార్థుల వివరాలపై మండల విద్యాశాఖాధికారి అప్పలరాజును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని విద్యాశాఖ ఆర్జేడీ ఎం. జ్యోతి కుమారి పరిశీలించారు. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షలకు 1,018 మంది హాజరుకావాల్సి ఉండగా 1,008 మంది విద్యార్థులు హాజరయ్యారు. 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వీరిలో ప్రతిభా విద్యాలయంలో ఇద్దరు, మదర్ పబ్లిక్ స్కూల్‌లో ఐదుగురు, రావలమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకరు గైర్హాజరయ్యారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ నాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రంగనాథం తదితరులు ఉన్నారు.



సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



మహతి స్కూల్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు



పరీక్ష హాల్లో విద్యార్థులు

- పలు పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి



ప్రతిభా విద్యాలయంలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి తిరిగి వస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



పరవాడ బాలికల పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులు

### నిఘా నీడలో..

పరవాడ: మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో పెదముషిడివాడ, లంకెలపాలెం, తానాం, పరవాడ బాలుర, పరవాడ బాలికల, వాడచీపురుపల్లి, పరవాడ సుమేధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వద్దకు ఉదయం 8 గంటలకే తల్లిదండ్రులు తమ విద్యార్థులతో వచ్చి నిరీక్షించారు. పదో తరగతి పరీక్షలకు వివిధ పాఠశాలల నుంచి 623 మంది బాలురు, 655 మంది బాలికలు హాజరయ్యారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, వాచీలు, వాటర్ బాటిళ్లను అనుమతించలేదని ఎంఈవో సునీత చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### తొలి రోజు ప్రశాంతంగా..

సింహాచలం: పదోతరగతి పరీక్షలు అడవివరం, పెందుర్తి మండలంలోని ప్రశాంతంగా జరిగాయి. సింహాచలం దేవస్థానం సాంస్కృతిక ఉన్నత పాఠశాలలో 251మంది, అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో 220 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అలాగే పెందుర్తి మండలంలో మొత్తం 12 కేంద్రాల్లో 3064 మందికి కేటాయించారు.

Date: 04/04/2023, Edition: Visakhapatnam(Pendurthi), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఉర్లోవ కొండపై క్వారీతో తీవ్ర నష్టం

- కొమిర రైతుల ఆందోళన



ఆందోళన చేస్తున్న కొమిర రైతులు

**రావికమతం:** ఉర్లోవ కొండపై మైఖేల్ ఆంటోని గ్రానైట్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని రైతులు కొమిర గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఆందోళన చేశారు. మాడుగుల మండలం ఉర్లోవ కొండ సర్వే నంబరు1/12,1/14లో మైఖేల్ ఆంటోని కంపెనీకి గ్రానైట్ అనుమతులిచ్చారని, ఆ ప్రాంతానికి తమ భూములున్నాయని, దీనివల్ల సాగుకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ఈ అంశాన్ని జిల్లా అధికారులు పరిగణనలోకి తీసుకుని గ్రామ సభ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని రైతులు సోలాం లక్ష్మి, బురిగ నూకరత్నం, గిరిజన సంఘం నాయకుడు రాజిబాబు కోరారు.

Date: 04/04/2023, Edition: Anakapalle (Narsipatnam), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఒప్పంద ఉద్యోగుల నిరసన

**నర్సీపట్నం:** ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ భోజన విరామ సమయంలో ఎంఈవో కార్యాలయం వద్ద సోమవారం ఏపీ విద్యాశాఖ సమగ్ర శిక్ష సొసైటీలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. క్రమబద్ధీకరించాలని నినాదాలు చేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే రెణ్నెల్లుగా పెండింగ్ జీతాలు చెల్లించాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పూడి వెంకట్రావు మాట్లాడుతూ మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఒప్పంద ఉద్యోగులు సతీష్, భవాని, దేవుళ్ల నాయుడు, లోకేశ్వరరావు, రామలక్ష్మి, పద్మ శ్రావణి పాల్గొన్నారు.

Date: 04/04/2023, Edition: Anakapalle (Narsipatnam), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# నేడే దుర్గమాంబ పండగ

సబ్బవరం: మండలంలోని టెక్కలిపాలెం గ్రామంలో కొలువైన శ్రీదుర్గమాంబ పండగను మంగళవారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సోమవారం



టెక్కలిపాలెంలో కొలువైన దుర్గమాంబ

నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. పోటీలను మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఎన్ఆర్ఐ గొంప వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో సుమారు 26 జట్లు పాల్గొన్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రధాన పండగ రోజైన మంగళవారం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు గొంప వెంకట రమణ, గ్రామ పెద్దలు పైల వెంకటరమణ, గొంప నాయనప్ప,భర్ణికాన బాబూరావు, పీబీవీఎస్ఎన్ రాజు,గండి రవి తదితరులు పాల్గొన్నారు.

Date: 04/04/2023, Edition: Visakhapatnam(Pendurthi), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# దుర్గమాంబ ఉత్సవాలకు ఏర్పాట్లు



బొద్దపువానిపాలెంలో కొలువుదీరిన దుర్గమాంబ

పరవాడ: మండలంలోని ఈ. బోనంగి శివారు బొద్దపువానిపాలెంలో కొలువుదీరిన దుర్గమాంబ గ్రామ దేవత పండగను ఈ నెల 6న వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఆలయాన్నివిద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. గురువారం ఉదయం నుంచి భక్తులు గ్రామ దేవత దుర్గమాంబను దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. ఆ రోజు రాత్రి అమ్మవారిని చిడతలు, భజనలు, డ్యాన్సులు, డప్పువాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తారు. అనంతరం భారీ బాణ సంచాకాల్పులతో అమ్మవారి అనుపోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు చెప్పారు.

Date: 04/04/2023, Edition: Visakhapatnam (Pendurthi), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# 6న ఆలయాల్లో సామూహిక హారతి

• హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ విడుదల

సబ్బవరం: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు విస్తృతం చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం మండల సమావేశం నిర్వహించారు.ఈ నెల 6వ తేదీన సామూహిక హారతి కార్యక్రమం,ధార్మిక జట్ల నిర్మాణం,మండల కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. వారం వారం దేవాలయం కేంద్రంగా భజనలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ నెల 9వ తేదీన అనకాపల్లి శ్రీసూర్యనారాయణ దేవాలయం నుంచి శారదా బ్రిడ్జి వరకూ హనుమాన్ శోభాయాత్ర జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను సబ్బవరం మూడు రోడ్ల కూడలిలోని హనుమాన్ ఆలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ పెద్దాడ రమణమ్మ,పి. వరలక్ష్మి, సి. వరలక్ష్మి, ఎస్. రవణతల్లి,అనకాపల్లి కన్వీనర్ వెంకటరమణ,వి. వంశీ కృష్ణ, పరవాడ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న రమణమ్మ తదితరులు

ఈనాడు
epaper.eenadu.net

# భూములన్నింటికీ ఒకే ధర చెల్లించాలి

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నుంచి ఎస్ఈజడ్‌కు అనుసంధాన రహదారి కోసం భూములు కోల్పోతున్న రైతులందరికీ ఒకే ధర చెల్లించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు డిమాండు చేశారు. నక్కపల్లి రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం రైతులతో ఆందోళన చేపట్టి తహసీల్దారు నీరజకు వినతిపత్రం అందజేశారు. కాగిత, న్యాయంపూడి, పాటిమీద తదితర గ్రామాలకు చెందిన రైతుల నుంచి భూములు తీసుకుంటున్నారని, పరిహారం ఒక్కో గ్రామానికి ఒక్కో రకంగా ఇవ్వడం సరికాదన్నారు. ఆందోళనలో రావి చిన్నా, రేకళ్ల శ్రీను, పెంటకోట నర్సింగరావు, నాగసబోయిన ఈశ్వరరావు, సుబ్బరాజు, నాగు, నాగేశ్వరరావు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

సాక్షి

# ఏఆర్ కానిస్టేబుల్ అరెస్టు

**అల్లిపురం (విశాఖ దక్షిణ):** విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ కండక్టర్‌పై దాడికి పాల్పడిన ఏఆర్ కానిస్టేబుల్‌ను సోమవారం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. టూటౌన్ సీఐ బెండు తిరుమలరావు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి పాడేరు నుంచి విశాఖకు ఆర్టీసీ బస్సు బయలుదేరింది. బస్సు చోడవరం వచ్చిన తరువాత ఏఆర్ కానిస్టేబుల్ ఎ.అప్పలనాయుడు బస్సు ఎక్కాడు. విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ వచ్చిన తరువాత కూడా కానిస్టేబుల్ బస్సు దిగకుండా నిద్రపోతున్నాడు. దీంతో కండక్టర్ రౌతు మురళీకృష్ణ అతనిని నిద్రలేపి కిందకి దిగమన్నాడు. దగ్గరుండి కిందకు దింపిన తరువాత ఏఆర్ కానిస్టేబుల్ అప్పలనాయుడు తిరిగి బస్సులోకి వచ్చి కండక్టర్‌తో వాగ్వాదానికి దిగి అతని ముఖంపై బలంగా దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో కండక్టర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సాక్షి

# పట్టుకున్నారు.. వదిలేశారు..!

- బాధితురాలికి చుక్కలు చూపిస్తున్న ఫోర్త్ టౌన్ పోలీసులు
- షాపు దోపిడీపై ఆరు నెలలైనా కేసు నమోదు చేయని వైనం

**సీతమ్మధార :** 'దొంగతనం జరిగినట్టు నిర్ధారణ అయింది. దొంగలెవరో సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. ఆరుగురిలో ముగ్గుర్ని అదుపులో తీసుకున్నారు. మరేమైందో గానీ నిందితులనూ విడిచిపెట్టేశారు..ఇంతవరకు కేసూ నమోదు చేయలేదు..' అని బాధితురాలు వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. ఆరు నెలలుగా కాళ్లరిగేలా ఫోర్త్ టౌన్ పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగలేదని, పోలీసు ఉన్నతాధికారులు స్పందించాలని ఆమె వేడుకుంది. బాధితురాలు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. శంగం,శరత్ థియేటర్‌కు ఆనుకుని తన పాన్ షాప్‌లో గత ఏడాది అక్టోబర్ 22వ తేదీ రాత్రి ఒంటిగంట సమయంలో ఆరుగురు యువకులు వచ్చి షాపులో ఉన్న రూ.30 వేలు విలువగల సిగరెట్లు, రూ.10వేలు దోచుకున్నారు. షాపులో



బాధితురాలు వరలక్ష్మి

దొంగత నం జరిగిందని మరుసటి రోజు గుర్తించి ఫోర్త్ టౌన్ పోలీసులకు ఫిర్యా దు చేశానని లక్ష్మి వెల్లడించింది. దీంతో పోలీసులు సంగం, శరత్ థియేటర్‌లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి చోరీకి పాల్పడిన వారిని గుర్తించారని, ఆరుగురిలో ముగ్గురుని అదుపులో తీసుకున్నారన్నారు. ఆయితే తనకు న్యాయం చేయకపోగా.. నిందితులను విడిచిపెట్టారని ఆరోపించారు. ఇంతవరకు ఫిర్యాదు నమోదు చేయకపోగా తనను ఎస్ఐ ఖగేశ్వరరావు బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇదిలావుండగా కేసు వ్యవహారం బయటకు రావడంతో ఫోర్త్‌టౌన్ పోలీసులు రాజీ కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఇటీవల ఓ కేసు విషయంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదునే మార్చి నేరస్తులకు సహకరించారన్న ఆరోపణలున్నాయి. తాజాగా ఈ సంఘటన కూడా వెలుగులోకి రావడంతో ఫోర్త్‌టౌన్ పోలీసుల వ్యవహారం వివాదాస్పదమవుతోంది.

Date: 04/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam District), Page: 8
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net



ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాగులు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి

# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## అయిదుగురు మావోయిస్టుల మృతి

**రాంచీ:** భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య ఝార్ఖండ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు నక్సలైట్లు మృతి చెందారు. వీరిలో ఇద్దరిని స్పెషల్ ఏరియా కమిటీ సభ్యులుగా గుర్తించారు. చత్రా-పాలము సరిహద్దుల్లో సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రాంచీకి 160 కి.మీ. దూరంలోని ఈ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం రావడంతో సీఆర్పీఎఫ్ కోబ్రా యూనిట్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. భద్రతా సిబ్బందిపైకి మావోయిస్టులు కాల్పులు జరపగా.. ఎదురుకాల్పులు జరిపినట్లు ఝార్ఖండ్ డీజీపీ అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. అయిదుగురు మావోయిస్టులు చనిపోయారని, వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నక్సల్స్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యులైన గౌతమ్ పాసవాన్, అజిత్ ఓరాన్‌లపై రూ.25 లక్షల చొప్పున రివార్డు ఉందని పేర్కొన్నారు. మృతుల్లో మరో ఇద్దరు.. అమర్ గంఝు, అజయ్ యాదవ్‌ల తలలపై రూ.5లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. అయిదో వ్యక్తిని సంజీత్ భుయాన్‌గా గుర్తించారు. వీరందరిపై వందకు పైగా కేసులు నమోదై ఉన్నాయని డీజీపీ అజయ్ కుమార్ సింగ్ ప్రకటించారు. ఘటనాస్థలంలో రెండు ఏకే-47 తుపాకులు, రెండు నాటు తుపాకులు సహా మరికొన్ని ఆయుధాలు లభించినట్లు పోలీసులు వెల్లడించారు. నక్సల్స్ తలదాచుకున్న శిబిరాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.

Date : 04/04/2023
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo :

సాక్షి

# ఎంతటివారినైనా ఎదుర్కోండి

- అవినీతిపరులు ఎంతటి శక్తివంతులైనా విధి నిర్వహణలో పోరాడండి
- న్యాయానికి తిరుగులేని బ్రాండ్ అంబాసిడర్ సీబీఐ
- సీబీఐ వజ్రోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ ఉద్బోధ




**వజ్రోత్సవ వేడుకలో మెడల్స్ గ్రహీతలు, అధికారులతో ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ:** అవినీతిపరులు ఎంతటి శక్తివంతులైనాసరే కర్తవ్య దీక్షలో ముందడుగువేసి పోరాడాలని కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) అధికారులకు ప్రధాని నరేంద్ర మోదీ కర్తవ్యబోధ చేశారు. సోమవారం ఢిల్లీలో ఏర్పాటుచేసిన సీబీఐ వజ్రోత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. ' కేంద్రప్రభుత్వ స్థాయిలో అవినీతిని ఎదుర్కొనేందుకు రాజకీయ సంకల్పానికి కొదువే లేదు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయసహకారాలు అందుతాయి. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. అవినీతిపై పోరాడండి. అవినీతిపరులు ఎంతటి శక్తివంతులైనాసరే తగ్గేదేలేదు' అంటూ సీబీఐ అధికారులను ఆదేశించారు. ' ప్రజాస్వామ్యం, న్యాయాలకు అవినీతే అతిపెద్ద అవరోధం. అవినీతి నుంచి దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత సీబీఐ పైనే ఉంది. అవినీతిపరులను వదలొద్దని ప్రజలు కోరుకుంటున్నారు. దశాబ్దాలుగా అవినీతితో లబ్ధిపొందిన నేతలు నేడు ఏకంగా సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలపైనే విమర్శలు చేసే పరిస్థితులు సృష్టించారు. పక్కదోవ పట్టించే వీళ్లను పట్టించుకోకుండా విధి నిర్వహణపై దృష్టిపెట్టండి. మన ప్రయత్నంలో అలసత్వం, నిర్లక్ష్యం వద్దు. ఇదే దేశం , దేశ ప్రజలు కోరుకునేది. దేశం, చట్టం, రాజ్యాంగం మీ వెన్నంటే ఉన్నాయి' అని అధికారులకు భరోసా ఇచ్చారు.

**ఫోన్‌కాల్‌తో వేలకోట్ల రుణాలు ఇప్పించుకున్నారు**

'స్వాతంత్ర్యం వచ్చేనాటికే దేశంలో అవినీతి తిష్టవేసి ఉంది. దీన్ని తొలగించాల్సిన ఆనాటి నేతలు కొందరు దీనిని మరింత పెంచడం దారుణం. ఎవరెంతగా అవినీతి చేయగలరనే పోటీ నడుస్తోందిప్పుడు. దీంతో దేశంలో పలు వ్యవస్థలు ధ్వంసమై ప్రభుత్వ విధానాలు నిర్వీర్యమై అభివృద్ధి ఆగిపోతోంది. దేశ ఐక్యత, స్నేహభావం, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే అవినీతిని పెకిలించాలి. ఇప్పుడు ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ వంటి పారదర్శకమైన విధానాలొచ్చాయిగానీ గతంలో కొందరు 'శక్తివంతమైన' నేతలు కేవలం ఫోన్‌కాల్ ద్వారా తమ వారికి వేలకోట్ల రుణాలు దక్కేలా చేశారు. అలా అయాచిత లబ్ధిపొందాక దేశం వదిలి పారిపోయారు. పారిపోయిన ఆర్థిక నేరగాళ్ల చట్టం ద్వారా మేం రూ.20,000 కోట్ల ఆస్తులను జప్తుచేశాం. ఇలాంటి అవినీతిపరులు మరింత తెగించి ప్రభుత్వం ద్వారా నిజమైన లబ్ధిదారులకు దక్కాల్సిన రేషన్, ఇళ్లు, స్కాలర్‌షిప్, పెన్షన్లనూ లూటీ చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చే ప్రతి రూపాయిలో కేవలం 15 పైసలే వాస్తవ లబ్ధిదారునికి చేరుతోందని స్వయంగా గత ప్రధానమంత్రే సెలవిచ్చారు' అని మోదీ గుర్తుచేశారు.

**అందరి నోటా సీబీఐ**

"ఏదైనా కేసు సంక్లిష్టంగా, సమస్యాత్మకంగా ఉందంటే పరిష్కారం కోసం ప్రజల నోట వినిపించే ఒకే ఒక పేరు సీబీఐ. 60 ఏళ్లుగా న్యాయం, సత్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా సీబీఐ నిలుస్తోంది. పంచాయతీ స్థాయిలో జరుగుతున్న ముఖ్య నేరాలనూ సీబీఐకి అప్పజెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో అవినీతి చిన్నదిగా కనిపించొచ్చు. కానీ అది పేదల హక్కులను లాగేసుకుంటుంది. కొత్తగా ఎన్నో నేరాలకు అంకురార్పణ చేస్తుంది... టుకడుతుంది' అని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా సీబీఐ అధికారులకు రాష్ట్రపతి పోలీస్ మెడల్స్‌ను, చక్కని దర్యాప్తు చేసిన సీబీఐ అధికారులకు బంగారు పతకాలను ప్రధాని ప్రదానం చేశారు. స్మారక తపాలా బిళ్ల, నాణేలను ఆవిష్కరించారు.

epaper.eenadu.net

# బస్సులో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురు యువకుల అరెస్టు

● 47 గ్రాముల మాదక ద్రవ్యాలు, గంజాయి, నగదు స్వాధీనం

**విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే:** బెంగళూరు నుంచి డ్రగ్స్ రప్పించి, విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసినట్లు విజయవాడ పోలీసులు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. నిందితుల నుంచి మొత్తం 47 గ్రాముల డ్రగ్స్, 500 గ్రాముల గంజాయి, రూ.22,900 నగదు స్వాధీనం చేసుకున్నారు. పటమట లంకకు చెందిన సున్నా సుహాస్ (25), పటమటకు చెందిన అర్జ సాయివరప్రసాద్ (24)లు స్నేహితులు. విలాసాల కోసం సులువుగా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసి అధిక ధరలకు హైదరాబాద్‌లో విక్రయించాలని నిర్ణయించుకున్నారు. బెంగళూరులో శశి అనే వ్యక్తి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేశారు. అతను ఓ జీన్స్ ప్యాంటు రహస్య జేబులో డ్రగ్స్ పెట్టి, దాన్ని దుస్తుల బ్యాగులో పెట్టి బెంగళూరు నుంచి విజయవాడకు వస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు ఇచ్చి పంపాడు. ఆ సరకును ఆటోనగర్ బస్ డిపోలో డ్రైవర్ వద్ద నుంచి తీసుకునేందుకు సాయి వరప్రసాద్, మరో స్నేహితుడైన అమ్మిరెడ్డి రాజా హర్షవర్ధన్‌తో కలిసి ఆటోనగర్ డిపోకు వచ్చాడు. దీనిపై స్పష్టమైన సమాచారం రావటంతో డీసీపీ విశాల్ గున్నీ పర్యవేక్షణలో పోలీసులు మెరుపుదాడులు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ నుంచి డ్రగ్స్ ఉన్న బ్యాగును సాయి వరప్రసాద్, రాజా హర్షవర్ధన్‌లు తీసుకుంటుండగా పట్టుకున్నారు. వారి నుంచి 23 గ్రాముల డ్రగ్స్, ఒక కారు, రూ.10,900 నగదు స్వాధీనం చేసుకున్నారు. సాయి వరప్రసాద్ ఇచ్చిన సమాచారంతో పటమట దర్శిపేట వద్ద సున్నా సుహాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 24 గ్రాముల డ్రగ్స్, 4 సెల్‌ఫోన్లు, రూ.12వేల నగదు, 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన వారెవరు అనే దానిపై పోలీసులు దృష్టి పెట్టారు.

## ఆర్టీసీ కార్గో కౌంటర్లలో ప్రతి పార్శిల్‌ను తనిఖీ చేయాలి: ఎండీ

కొందరు డ్రైవర్లు, కండక్టర్లు అనుమతిలేని లగేజీ తీసుకుంటున్నారని, సంస్థకు చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో గంజాయి, గుట్కా, లిక్కర్, చట్ట విరుద్ధమైన వస్తువుల రవాణాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లోగానీ, పార్శిల్ కౌంటర్లలో ఇటువంటి వస్తువులేవీ అనుమతించకూడదని హెచ్చరించారు. ఇకపై బుక్‌చేసే ప్రతి పార్శిల్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# మా ఎమ్మెల్యేలు అడిగినవి కాదనొద్దు!

## ఐపీఎస్‌లకు జగన్ దిశానిర్దేశం

- ఫలితాలొచ్చేలా పని చేయాలి
- బదిలీలు, పోస్టింగ్‌ల ముందు కీలక సూచన

అమరావతి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): 'మీరందరూ బాగా పనిచేయాలి.. ఫలితాలు వచ్చేలా మీ పనితీరు ఉండాలి.. సంక్షేమ పథకాలు ఉన్నా మీ పని మీరు చేయాలి.. మా ఎమ్మెల్యేలు అడిగినవి దాదాపు కాదనొద్దు' అంటూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని ఐపీఎస్ అధికారులకు స్పష్టం దిశానిర్దేశం చేశారు. సోమవారమిక్కడ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బ్యూరోక్రాట్లు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశమైన ఆయన.. ముందుగా ఐపీఎస్ అధికారులతో మాట్లాడారు. ఎన్నికల ఏడాది అయినందున ఐజీ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు ఈ వారంలో భారీగా బదిలీలు జరుగనున్న నేపథ్యంలో ఈ సమావేశం జరగడం విశేషం. సీఎం శాంతిభద్రతలపై ఆరా తీస్తారనే ఉద్దేశంతో వారు పూర్తిగా సంసిద్ధులై వెళ్లారు. అందుకు భిన్నంగా ఆయన మాట్లాడడంతో కొందరు తలూపినా మరికొందరు అవాక్కయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన వ్యతిరేక ఫలితాలు, ప్రభుత్వంపై అసంతృప్తితో సొంత ఎమ్మెల్యేలే క్రాస్ ఓటింగ్ చేయడంతో ప్రమాదాన్ని పసిగట్టి రూటుమార్చిన జగన్.. 'మా ఎమ్మెల్యేలు అడిగిన పనులు చేయండి.. కాదనొద్దు' అని ఐపీఎస్‌లకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా సంక్షేమ పథకాలు ఉన్నాయని, అయినా మీ పని మీరు చేయాలని నర్మగర్భంగా తనకేం కావాలో చెప్పేశారు. ఎమ్మెల్యేలు అడిగే పనుల్లో సక్రమమైనవి ఉంటే ఎలాగూ చేస్తాం కదా.. ప్రత్యేకంగా చెబుతున్నారంటే హద్దులు దాటినా అడ్డుకోవద్దనేగా.. అని కొందరు ఐపీఎస్‌లు తమ సహచరులను అడుగుతున్నారు. 'ఇప్పుడు బాగానే ఉంటుంది.. రేపు ప్రభుత్వం మారినా, ఎవరైనా కోర్టుకు వెళ్లినా ఇబ్బందులు తప్పవు' అనే ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎమ్మెల్యేలు ఏదంటే అది అడిగే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని అనుమానిస్తున్నారు. సొంత ఆదాయం కోసం ఇసుక తరలింపు, పొరుగు మద్యం తెచ్చుకోవడం లాంటివి అడిగితే చేయడం కష్టమనే భావన వ్యక్తమవుతోంది. సీఎంవో నుంచి చెబితేనే ఏ పనైనా చేయాలంటూ నాలుగేళ్లుగా కలెక్టర్లు, ఎస్పీలకు ఉన్న ఆదేశాలకు భిన్నంగా జగన్ మాట్లాడడంతో పోలీసు అధికారులు ముక్కున వేలేసుకున్నారు. రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు, కొందరు ఎస్పీలు హాజరయ్యారు.

Date: 04/04/2023, Edition: Visakhapatnam, Page: 11
Source : https://epaper.andhrajyothy.com

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు





**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 3 :** పోలీస్ అధికారులు, సిబ్బంది కోడిపందాలు, నాటుసారా తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా ఎస్పీ %ఎం% గౌతమి శాలి ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించి, భద్రత పరమైన లోటు పాట్లు ను పరిశీలించి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బుచ్చయ్యపేట మండలం, వడ్డాది గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి, ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, 1,110 నగదు, 2 పందెం కోళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్:37/2022 గంజాయి కేసులో తప్పించుకొని తిరుగుతున్న నిందితుడు గొల్లూరి లక్ష్మణరావును అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. సెబ్ అధికారులు దాడి చేసి ఒక కేసు నమోదు చేసి, ఒకరిని అదుపులోనికి తీసుకొని, 5 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 26 మంది పై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది పై కేసులు నమోదు చేశారు. త్రిపుల్ రైడింగ్ చేస్తున్న 52 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 766 కేసులు నమోదు చేసి, ఈ-చలానాగా రూ.1,62,655లను విధించారు. ప్రజలకు దిశా ఎస్ ఓ ఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించి, 10 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,10,004 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,714 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబా ల తనిఖీలు నిర్వహిస్తున్నారు. గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటీపీ ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి, నేరాలు నివారించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించడం మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.

